ప్రజాశక్తి

శుక్రవారం 15 నవంబర్ 2024

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

భారాలపై ప్రజాపోరు



విశాఖ జిల్లా సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు తదితరులు

నిత్యావసరాల ధరాభారం, ట్రూఅప్, సర్దుబాటు పేరుతో విద్యుత్ ఛార్జీల పెంపు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హామీల అమలులో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిపిఎం చేపట్టిన ప్రజాపోరు ముగింపు సందర్భంగా విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని అన్ని తహశీల్దార్ కార్యాలయాల వద్ద, జివిఎంసి మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద ధర్నాలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్లకు వినతిపత్రాలు అందజేశారు. నర్సీపట్నం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నానుద్దేశించి సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి లోకనాథం, విశాఖలో సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జివిఎంసి సిపిఎం ఫ్లోర్‌లీడర్ డాక్టర్ బి.గంగారావు మాట్లాడారు.

▶ వార్తలు 8వ పేజీలో..



అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం తదితరులు

ప్రేమను అంగీకరించలేదని యువతిపై దాడి

▶ వార్త మెయిన్ 3లో..

ఉక్కు ప్రైవేటీకరణను నిరసిస్తూ పోస్టుకార్డు ఉద్యమం

▶ వార్త మెయిన్ 3లో..

విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపు అడ్డగింత

▶ వార్త మెయిన్ 2లో..

జివిఎంసి కమిషనర్‌తో చర్చలు ఫలవంతం : సిఐటియు

▶ వార్త 3లో..

సాగునీటి సంఘాల ఎన్నిక వాయిదాతో...

చల్లారిన రాజకీయ వేడి

గ్రామాల్లో కూటమికి అంతర్గత సమస్యలు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

పల్లెల్లో సాగునీటి సంఘాల ఎన్నికలపై రాజకీయ సందడి మొదలైంది. గ్రామాల్లో పట్టు నిలుపుకునేందుకు ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. ఏకగ్రీవానికి ఉన్న అవకాశాలను టిడిపి, వైసిపి నాయకులు అన్వేషిస్తున్నారు. సాధారణ ఎన్నికల తరువాత జరగనున్న ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలు రెండూ ప్రతిష్టగా తీసుకున్నాయి. ఓటర్ల తుది జాబితా 13న విడుదలైంది. ఎన్నికల నోటిఫికేషన్ 20న విడుదలకు అధికారులు సిద్ధమవుతున్న క్రమంలో ప్రభుత్వం వాయిదా వేయడంతో రాజకీయ వేడి చల్లారింది. మళ్లీ ఎప్పుడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలనేది తెలియజేస్తామని కలెక్టర్లకు ప్రభుత్వం తెలిపింది. అంతవరకు ఎన్నికల ప్రక్రియ నిలిపివేయాలని సూచించింది. ముందు జారీచేసిన తేదీల ప్రకారం ఎన్నికలు జరుగుతాయని ఔత్సాహికులు ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే, అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 22 వరకు ఉండడంతో నీటి సంఘాల ఎన్నికలను ప్రభుత్వం వాయిదావేసింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ సమావేశాల్లో ఉండగా, ఎన్నికలు నిర్వహిస్తే అభ్యర్థుల ఎంపిక నుంచి ఫలితాల వరకు ప్రతికూల ఫలితాలొస్తాయని భావించి ప్రభుత్వం ఎన్నికలనే వాయిదా వేసింది.

వాస్తవానికి 20న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, 23 నాటికి నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు, 26 నాటికి డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, 29 నాటికి ప్రాజెక్టు కమిటీల ఎన్నిక పూర్తి కావాల్సిఉంది. ఈ ఎన్నికలను వాయిదా వేసిన ప్రభుత్వం, ఎప్పుడు నిర్వహించనున్నదీ స్పష్టత ఇవ్వలేదు. ఏమైనా అసెంబ్లీ సమావేశాల అనంతరం నీటి సంఘాల ఎన్నికలను ప్రభుత్వం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత అంతర్గత ఏర్పాట్లు పూర్తిచేసుకున్నాక నోటిఫికేషన్ ఇచ్చే అవకాశముంది. గ్రామాల్లో కూటమి పార్టీల నాయకుల మధ్య అంతర్గత సమస్యలు పెరుగుతున్నాయి. గ్రామాల్లో రాజకీయంగా బలపడేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో ఒకరంటే ఒకరికి పడని పరిస్థితి టిడిపి, జనసేన, బిజెపిలో ఉంది. నీటి సంఘాల ఎన్నికల్లో పోటీచేసే వారు మూడు పార్టీల్లోనూ ఉన్నారు. ఎక్కువగా జనసేన, టిడిపి నాయకులు పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడానికి ముందు కూటమి పార్టీల గ్రామస్థాయి నాయకత్వంలో నెలకొన్న అంతర్గత ఇబ్బందులను పరిష్కరించుకొని ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో టిడిపి ఉంది. ఈ నేపథ్యంలో నీటి సంఘాల ఎన్నికలను తాత్కాలికంగా ప్రభుత్వం వాయిదావేసినట్లు కనబడుతోంది.

ధాన్యం సేకరణకు సిద్ధం కావాలి

జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ మయూర్‌అశోక్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరించడానికి సిద్ధం కావాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది గురువారం ఏర్పాటుచేసిన శిక్షణా తరగతులకు జాయింట్ కలెక్టర్ హాజరై పలు సూచనలు చేశారు. కళ్లాలలోని ధాన్యం, తేమ శాతం కనుగొనే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రం నుంచి మిల్లులకు వెళ్లే వరకు జిపిఎస్ ద్వారా పర్యవేక్షించనున్నట్లు చెప్పారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. జిల్లాలో 40 రైతు సేవా కేంద్రాలను 10 క్లస్టర్లుగా ఏర్పాటుచేసినట్లు చెప్పారు. రబీ 2024-25 సీజన్‌లో వరి పంట సాగు తగ్గించి చిరుధాన్యాల సాగు ప్రోత్సహించాలన్నారు. ముఖ్యంగా రాగి పంట సాగును ప్రోత్సహిస్తూ సాగు విస్తీర్ణం పెంచాలని, రాగి పంటను కూడా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయం గురించి రైతులందరిలో అవగాహన కల్పించేలా సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం వ్యవసాయ శాఖ జిల్లా కార్యాలయములో ఉన్న ప్రకృతి వ్యవసాయ కార్యాలయం, పురుగు మందుల పరీక్ష కేంద్రం, జీవ నియంత్రణ పరీక్ష కేంద్రం, సంచార భూసార పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి కె.అప్పలస్వామి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా పౌరసరఫరాల అధికారి పి.భాస్కరరావు, మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ,ఉద్యాన విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

హెచ్‌ఎస్‌ఎల్‌లో ఎఫ్‌ఎస్‌ఎస్ కీల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : హిందుస్థాన్ షిప్‌యార్డు లిమిటెడ్‌లో కీల్ ప్రాజెక్టుకు గురువారం కంట్రోలర్ వార్‌షిప్ ప్రొడక్షన్ అండ్ అక్విసిషన్ విభాగం వైస్ అడ్మిరల్ బి.శివకుమార్ శంకుస్థాపన చేశారు. ఆధునిక యుద్ధనౌకల రూపకల్పన, నిర్మాణంలో హెచ్‌ఎస్‌ఎల్ సామర్థ్యం పెంచేందుకు ఇది ఉపయోగపడుతుందని శివకుమార్ తెలిపారు. హెచ్‌ఎస్‌ఎల్‌లో నిర్మాణంలో ఉన్న 44000 టన్నుల ఫ్లీట్ సపోర్ట్ షిప్ 80 శాతం స్వదేశీ కంటెంట్‌లో ఇది మొదటిదని, ఇది సముద్రంలో ఫ్లీట్‌ను ఇంధనం, నీరు, మందుగుండు సామగ్రి నిల్వలతో నింపడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.



కీల్ ప్రాజెక్టు శంకుస్థాపనలో హిందూస్థాన్ షిప్‌యార్డు అధికారులు, కార్మికులు

వైసిపిపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం

గుడివాడ అమర్‌నాథ్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : గత వైసిపి ప్రభుత్వంపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని వైసిపి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. బీచ్ రోడ్డులోని బొత్స సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం దివాళా తీసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. సంపద సృష్టిస్తామని చెప్పి అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. సూపర్ సిక్స్ హామీలను అమలుచేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. చంద్రబాబు మోసాలు బయటపడతాయని వైసిపి కార్యకర్తలను అరెస్టు చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టు తర్వాత తమను కూడా అరెస్టు చేస్తారని వదంతులు వినిపిస్తున్నాయని, తాము దేనికైనా సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

సినీనటి శ్రీరెడ్డిపై ఫిర్యాదు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సిఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత పట్ల అనుచితంగా వాఖ్యలు చేస్తూ యూట్యూబ్‌లో వీడియో చేసిన సినీనటి శ్రీరెడ్డిపై దక్షిణ నియోజకవర్గం తెలుగు మహిళ నాయకులు గురువారం ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు.


కబడ్డీ పోటీలో పాల్గొన్న చిన్నారులు

విసిసి ఆటల పోటీలు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : చిల్డ్రన్స్ డేను పురస్కరించుకొని జిల్లాలో 85 ప్రాంతాలలో వైజాగ్ చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యాన గురువారం వివిధ రకాల పోటీలు నిర్వహించారు. సబ్ జూనియర్స్, జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో డ్రాయింగ్, లెమన్ అండ్ స్పూన్, రన్నింగ్, మ్యూజికల్ చైర్, సీనియర్స్‌కు కబడ్డీ, ఖోఖో, క్విజ్ తదితర పోటీలు నిర్వహించినట్లు కన్వీనర్ కె.సుశీల తెలిపారు. పిల్లలు ఆరోగ్యకరంగా ఎదగాలంటే క్రీడలను అలవాటు చేయాలన్నారు. జగదాంబ, కంచరపాలెం, అక్కయ్యపాలెం, గోపాలపట్నం, మద్దిలపాలెం, మధురవాడ, ఆరిలోవ, పెందుర్తి, మల్కాపురం, గాజువాక, స్టీల్‌ప్లాంట్ జోన్లలో ఈ పోటీలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విసిసి జోన్ కన్వీనర్లు డి.కొండమ్మ, డి. శైలజ, గీతాంజలి, అరుణ, ఎం.ఎల్లాజి, అప్పారావు, కృష్ణారావు, కుమారి, స్వర్ణలత, సతీష్, సంధ్యారాణి, శ్రీకాంత్, దీపిక, విజయలక్ష్మి, రోహిణి, హేమ, సరోజిని, కృష్ణవేణి, సౌమ్య, మానస, దివ్య, జాహ్నవి, దివ్య, వర్షిణి, పుష్ప, సుజాత, యామిని, మహలక్ష్మి, గాయత్రి, పద్మ, పరమేశ్వరి, కావ్య పాల్గొన్నారు.



హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న శోభారాణి

శ్రీ కనకమహాలక్ష్మి ఆలయం హుండీ లెక్కింపు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : బురుజుపేటలోని శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి హుండీకి సెప్టెంబర్ 11 నుంచి ఈ నెల 13వ తేదీ వరకు వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. రూ.39,28,888 నగదు, బంగారం 52 గ్రాములు, వెండి ఒక కిలో 123 గ్రాములు, విదేశీ కరెన్సీ వచ్చిందని దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.శోభారాణి మీడియాకు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆమెతోపాటు, సహాయ కార్య నిర్వహణాధికారి కె.తిరుమల్లేశ్వరరావు, ఎవిఎన్ కాలేజీ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఎస్.వరప్రసాద్, వన్ టౌన్ సిపి జి.రామకృష్ణ పాల్గొన్నారు.

బ్రహ్మానందరెడ్డిని పరామర్శించిన కొనకళ్ల

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఇటీవల ప్రమాదానికి గురై కిమ్స్ ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎపిఎస్ఆర్‌టిసి జోన్ 1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెఎస్.బ్రహ్మానందరెడ్డిని రీజినల్ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు గురువారం పరామర్శించారు. ఆయనకు మెరుగైన వైద్యం అందివ్వాలని కిమ్స్ ఎన్ఆర్ఐ ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు.

'దేవకి నందన వాసుదేవ' చిత్రయూనిట్ సందడి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : దేవకి నందన వాసుదేవ చిత్ర యూనిట్ గురువారం నగరంలో సందడి చేసింది. శ్రీ లలితాంబిక ప్రొడక్షన్ బ్యానర్‌పై హీరో మహేష్‌బాబు మేనల్లుడు గల్లా అశోక్ హీరోగా, మానస వారణాసి హీరోయిన్‌గా, అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో, సోమినేని బాలకృష్ణ నిర్మిస్తున్న దేవకి నందన వాసుదేవ చిత్రం ప్రమోషన్‌లో భాగంగా గురువారం దసపల్లాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో గల్లా అశోక్ మాట్లాడుతూ, మంచి కమర్షియల్ సినిమాకు వినోదం మేళవించినట్లు తెలిపారు. హనుమాన్ దర్శకుడు ప్రశాంత వర్మ కథ అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బాలకృష్ణ, హీరోయిన్ మానస వారణాసి పాల్గొన్నారు.

రీసెర్చ్ స్కాలర్స్ హాస్టల్ చీఫ్ వార్డెన్‌గా విజయ్‌బాబు

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : పరిశోధకుల వసతి గృహం చీఫ్ వార్డెన్‌గా మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆచార్యులు ఒమ్మి విజయ్ బాబు నియమితులయ్యారు. నియామక ఉత్తర్వులు ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఇఎన్.ధనుంజయరావు అందజేశారు. శుక్రవారం విజయ్ బాబు బాధ్యతలు స్వీకరిస్తారు.

విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాలాంధ్ర 23వ పుస్తక మహోత్సవ ప్రదర్శనను టర్నర్ చౌల్ట్రీలో గురువారం జివిఎంసి కమిషనర్ పి.సంపత్‌కుమార్ ప్రారంభించారు. ప్రాంగణంలో ఉన్న వివిధ రకాల పుస్తకాలను ఆయన తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిజిటల్ యుగంలోనూ పుస్తకాలకు ఆదరణ తగ్గకుండా, అన్ని రకాల పుస్తకాలను ఒకే చోట పెట్టి, పుస్తక ప్రియులను చదివించడంలో విశాలాంధ్ర ఎనలేని కృషి చేస్తుందన్నారు. అందరికీ అందుబాటు ధరలలో ప్రత్యేక పుస్తక ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు. నాగార్జున యూనివర్సిటీ పూర్వపు వైస్ ఛాన్సలర్ వి.బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ, పుస్తకాల్లో లోతైన విషయాలు తెలుసుకోవచ్చన్నారు. కార్పొరేటర్ ఎజె.స్టాలిన్ మాట్లాడుతూ, ఈ పుస్తక ప్రదర్శన డిసెంబర్ 10వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ డిజిఎం టి.మనోహర్‌నాయుడు, బుక్ హౌస్ మేనేజర్ పి.ఎ.రాజు, ఉప్పల అప్పలరాజు, జిఎస్‌జె.అచ్యుతరావు, తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S.No. 537 / 2023

Between:
Canara Bank, Adarshnagar Branch, Rep. by its Branch Manager ...Plaintiff
And:
M/s. SVR Furniture and others ...Defendants

SUMMONS

To,
D-2: Nagalla Naga Raju,
S/o. (Late) N.Vasantha Raju,
aged 50 years,
Hindu Residing at
D.No. 50-81-19/2,
Opp Central Bank,
Visakhapatnam.

Please take summons that the above O.S. 537/2023 posted to the your appearance on **Dt. 11-12-2024** at about **10-30 A.M.** before the Honourable Court in person or through your advocate failing which the matter will be decided experte.

(By Court Order)
P.NAGINI
Advocate,
Visakhapatnam.

IN THE COURT OF THE III ADDL. CHIEF JUDICIAL MAGISTRATE AT: VISAKHAPATNAM
C.C.416/2022

Between:
Atchyutana Venkata Subba Rao ...Complainant
And:
1) Kakarlapudi Shivaji
2) Atchyutana Jagannadha Rao ...Accused

NOTICE

To,
Accused No.1:
Kakarlapudi Shivaji,
S/o. Janakarama Raju,
aged about 52 years,
R/at D.No.9-1-46/1,
CBM Compound,
Visakhapatnam-530 003.

Please take notice that the complainant herein has filed the above complaint against you and accused No.2 seeking punishment for the offences under Sec.420, 468, 471 R/W Sec.34 of IPC and other reliefs. You are therefore, required to appear in person or through a duly instructed Advocate/Pleader on **20-12-2024** at **10.30 A.M.**, in the above Court to answer all material questions and in case of your failure to do so the case would be proceed against you both in your absence in accordance with the procedure as laid down under law.

O. SRINIVAS
Advocate for Complainant
Visakhapatnam,
Cell: 9440710962.

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.177/2024

Between:
State Bank of India, SME Centre
Visakhapatnam,
Rep. by its Manager ...Plaintiff
And:
M/s. Sai Vijaya Durga Rice Centre
& another ...Defendants

SUMMONS

To,
D-1:M/s.Sai Vijaya Durga Rice Centre,
Rep. by its Prop:
Sri Konchada Krishna Rao,
S/o. Neelakantam,
D.No.10-8-66, Kanithi Road,
Near Old Municipal Office,
Gajuwaka, Visakhapatnam-26.
D-2: Sri Konchada Krishna Rao,
S/o. Neelakantam, Hindu,
aged 52 years, Prop. of
M/s. Sai Vijaya Durga Rice Centre,
R/at D.No.4-94, Flat No.301,
Alluri Towers, Beside ICICI Bank,
Chinagantyada, Visakhapatnam-26

Please take notice that the above-named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **16-12-2024** for your appearance on that day **10:30 A.M**. you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in yourabsence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI,
Advocate,Visakhapatnam.

IN THE COURT OF THE A.P. CO-OPERATIVE TRIBUNAL AT VIJAYAWADA
O.P. NO. 3/2024

Between :
The Visakhapatnam Steel Plant Contract Workers Mutually Aided Co-Operative Thrift and Credit Society Ltd., ... Petitioner
AND
Jajula Ramu, S/o Adiyya, D.No. 8-250, Attavaripalem, Pedamadaka, Agarampudi, Visakhapatnam - 530053. .... Respondent

పై నెంబరు గల ఓ.పి.లో పిటీషనరు అయినటువంటి సొసైటీవారు రెస్పాండెంటు అయినటువంటి మీపై రావలసిన బాకీ నిమిత్తం సదరు పై కోర్టులో ఓ.పి. వేసియున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఎన్ని సమన్లు పంపిననూ అందుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్‌కు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు ది. 29-11-2024వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొన గలరు. లేనిచో పై నెంబరు గల పిటీషన్‌ను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదా : 29-11-2024

ఎం.పరమేశ్వరరావు, బి.కాం. ఎల్ఎల్.బి.,
అడ్వకేట్,
డోర్‌నెం. 31-15-11, కాటూరివారివీధి,
మాచవరం డౌన్, విజయవాడ -4.
సెల్ : 9390606066

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I.A. No, 593 OF 2022 IN
O.S. No. 143 OF 2010

Between:
St. Stephen Education Society & another . . . Petitioners/Plaintiffs
And:
Smt. Rani Kamala Devi and others . . . Respondents/Defendants

NOTICE

To,
R-2: Sri Seemakurthi Bangarraju S/o Sri Gunnaiah, D. No. 12-24-8, Subhash Nagar, Bheemunipatnam, Visakhapatnam District
R-3: Sri Seemakurthi Venkata Satya Gunnayya S/o Sri Gunnaiah, D. No. 12- 24-8, Subhash Nagar, Bheemunipatnam, Visakhapatnam District
R-6: Sri Seemakurthi Rama Rao S/o. Sri Nookaraju, D. No. 12-24-8, Subhash Nagar, Bheemunipatnam, Visakhapatnam District.

Please take notice that the above named Petitioner/Plaintiff in the above numbered Petition filed against you and you are hereby summoned to appear before the above Court in person or through a Pleader duly instructed, and the matter stands posted to **12.12.2024 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the Suit will be heard and determined in your absence basing on the material available in the Court.

DDM & Co
SRINIVAS AJJARAPU
N S MOHAN, Advocates
Visakhapatnam. Cell : 9848192978

IN THE HONOURABLE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. No. 551 OF 2024

Between:
Sri Ramakrishna Raju Rudraraju . . . Plaintiff
And:
Sri Meesala Srinivasa Rao . . . Defendant

NOTICE

To:
Sri Meesala Srinivasa Rao
S/o. Sri. Meesala Simhadri Naidu, Proprietor MSR Estates, Flat No. 1, 4th Floor, Talupala Oceanic Apartments, Opp. Appu Garh, Beach Road, MVP Colony, Visakhapatnam 530 017
(Mob: 9553924567) residence at # 10-78/4, Flat No. 280, Visalakshi Nagar, Near BVK College, Visakhapatnam

Please take notice that the above named Plaintiff has instituted the above Suit against you for recovery of amount with subsequent costs and other reliefs. You are hereby summoned to appear before the above Court in person or through a Pleader duly instructed, and the matter stands posted to **11-12-2024 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the Suit will be heard and determined in your absence basing on the material available in the Court.

DDM & Co
SRINIVAS AJJARAPU
N S MOHAN,
Advocates, Visakhapatnam.
Cell : 9848192978

IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
OS 705/2023

Between:
Ananthapatnaikuni Sasikala . . . Plaintiff
And:
Madhupada Satish . . . Defendant

To:
Madhupada Satish
S/o not known,
D.No. 45-35-26, FF 4,
Sai Residency
Visakhapatnam 16

NOTICE UNDER ORDER 5 RULE 20 CPC

The plaintiff filed suit for eviction against you in above court. You are hereby directed to appear before the court either in person or by advocate at **10.30am on 22-11-2024** failing which the matter will be called and you will be set exparte and court will pass necessary orders.

By order of the court.
KUPPILI MURALIDHAR
Advocate
Visakhapatnam
Cell: 9849392477

పలుచోట్ల బాలల దినోత్సవం



ఆరిలోవలో విద్యాసామగ్రి అందజేస్తున్న డిఇఒ పక్కనే సుధాక్

ప్రజాశక్తి - ఆరిలోవ : బాల్యం నుంచే క్రమశిక్షణతో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని డిఇఒ ప్రేమ్ కుమార్ సూచించారు. గురువారం 10వ వార్డు నేతాజీనగర్ మండల ప్రాధమిక పాఠశాలలో బాలల దినోత్సవంలో పాల్గొని, చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులరి్పంచారు. టిడిపి బిసి సెల్ పార్లమెంటరీ అధికార ప్రతినిధి సుధాకర్ సొంత నిధులతో సమకూర్చిన నోటుపుస్తకాలు, విద్యాసామగ్రిని 130 మంది విద్యార్థులకు అందజేసారు. హెచ్‌ఎం పార్వతి, విశాఖ రోట్రెక్టు స్టూడెంట్స్ క్లబ్ ప్రెసెడెంట్ అపరంజని పాల్గొన్నారు.

వీధి బాలల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో..

వీధి బాలల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దీనదయాల్ పురంలోని ప్రభుత్వ బాలుర పరిశీలన గృహంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. రెండో అడిషనల్ చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ యస్.వరలక్ష్మి, జువనైల్ జస్టిస్ సభ్యులు పి.సూర్యభాస్కరరావు, ఐసిఐసిఐ రిటైర్డ్ ఛీఫ్ మేనేజర్ బి.మణిమాల, పరిశీలన గృహం పర్యవేక్షణాధికారి కె.వీరయ్య పాల్గొన్నారు.

సీతమ్మధార : 27వ వార్డు జనసేన అధ్యక్షులు గుండు సురేషబాబు (చంటి) పుట్టినరోజు సందర్భంగా జనసేన నగరకార్యాలయంలో బాలల దినోత్సవం నిర్వహించారు. స్థానిక పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు, పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసారు,జనసేన నేతలు శివప్రసాద్, త్రివేణి, అమరాపు దుర్గ, నారా నాగేశ్వరరావు, శ్రీనివాస రావు, శ్రీనివాసపట్నాయక్, కందుల రాజశేఖర్ పాల్గొన్నారు.

ఆనందపురం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం పట్నాయక్ , జై జవాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు..జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను కుప్ప రామలక్ష్మి, శైలజ భాస్కరరావు. ముత్యాల నాయుడు ,శంకరరావు, ఎంపియుపి హెచ్‌ఎం అంజనీకుమారి, సుబ్బలక్ష్మి, ప్రవీణకుమారి. జయలక్ష్మి పాల్గొన్నారు.

వేములవలస ఎంపిపి పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవంలో ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వరరావు, ఉపాధ్యాయులు సుభాషిణి, పద్మావతి, పాల్గొన్నారు.శొంఠ్యాం వెంకట విద్యాపీఠ్‌లో పాఠశాల చైర్మన్ రొంగలి వెంకటేశ్వరరావు, కరస్పాండెంట్ పద్మ, ప్రిన్సిపాల్ సత్యవేణి, వెల్లంకి రవీంద్రభారతి పాఠశాలలోయన్.వెంకటేష్, జి.ఆర్.వసంత, మంగ లక్ష్మి, ఉమామహేశ్వరరావు, రమణ పాల్గొన్నారు. గంభీరం జెడ్‌పిహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం ప్రసాద్, వైస్ఎంపిపి బొట్టా లక్ష్మిరామకృష్ణ పాల్గొన్నారు.

భీమునిపట్నం : సన్ స్కూల్‌లో బాలల దినోత్సవంలో చాచా నెహ్రూకు నివాళులర్పించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. సన్ స్కూల్ అధ్యక్షులు లక్ష్మీ లావణ్య పాల్గొన్నారు. మండలంలోని సింగనబంద పంచాయితీ కృష్ణంరాజు పేట ఎంపియుపి పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం, జి సత్య నారాయణ పాల్గొన్నారు.

గాజువాక :దువ్వాడలోని శ్రీరామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ పొన్నాడ వాసుదేవరావు, ప్రిన్సిపల్ లలితకుమారి,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గిరీష్ విద్యానికేతన్‌లో.. జివింఎసి 76వ వార్డు. గాంధీనగర్ గిరీష్ విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవం జరిగింది. విద్యార్థుల విభిన్న వేషధారణలు, నృత్యాలు, స్కిట్ల ప్రదర్శనలతో అలరించారు. ప్రిన్సిపల్ బి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనకాపల్లి : మండలంలోని మామిడిపాలెం జెడ్‌పి హైస్కూల్‌లో నెహ్రూ విగ్రహానికి హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆటల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హెచ్‌ఎం బి.శ్రీధర్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తుమ్మపాల జెడ్‌పి హైస్కూల్లో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ సర్పంచ్ కర్రి బాబి, హెచ్‌ఎం శంకర్రావు, స్కూల్ కమిటీ చైర్మన్ బలరాం పాల్గొన్నారు. అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గాంధీనగరం బిసి హాస్టల్, ఎంహెచ్ హైస్కూల్లో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యాన ...

అనకాపల్లి : మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతి సందర్భంగా గురువారం నెహ్రూ చౌక్‌లోని నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కాంగ్రెస్ నాయకులు మలపురెడ్డి కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కాళ్ళ సత్యనారాయణ, పిఎస్ దత్తు, తుట్టా రమణ, బోయిన భానుమూర్తి యాదవ్ పాల్గొన్నారు.



అనకాపల్లిలో కాంగ్రెస్ నేతల నివాళి

సబ్బవరం : స్థానిక ప్రతిభా విద్యాలయంలో బాలల దినోత్సవం సందర్భంగా కరస్పాండెంట్ ఆదిరెడ్డి రమణ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో పాల్గొని అలరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ముందుగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అన్నీ జోసెఫ్ పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట సెయింట్ జాన్స్ పాఠశాలలో స్థానిక వైద్యాధికారి తిరుపతిరావు నెహ్రూ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ బత్తుల నోబెల్ కుమార్, కరస్పాండెంట్ బత్తుల అనురాధ పాల్గొన్నారు. తాళ్ళపాలెం శ్రీగాయత్రి హైస్కూలో వేడుకల్లో కరస్పాండెంట్ బి.రామ్‌కుమార్, ఐయినాల అప్పారావు, ప్రిన్సిపాల్ వై. నగేష్ పాల్గొన్నారు.

దేవరాపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీ ఎంపీపీ పాఠశాలలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. కేజీబీవీలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, పాఠశాల కమిటీ చైర్మన్ వంజంగి సూర్య నారాయణ, నాయకులు కొల్లి ఈశ్వరరావు, కాటపల్లి సృజన, హెచ్‌ఎం సిహెచ్ రామారావు పాల్గొన్నారు.

ములగాడ : స్థానిక స్వామి వివేకానంద పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. కరస్పాండెంట్ దాసరి మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ దాసరి రైను పాల్గొన్నారు.



రామకృష్ణ పాఠశాలలో బాలల దినోత్సవంలో చిన్నారులు

బుచ్చయ్యపేట : మండలంలోని కేపీ అగ్రహారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ గోపిశెట్టి శ్రీను ఉప సర్పంచ్ డి ముసిలి నాయుడు బహుమతులను అందజేశారు.

యలమంచిలి : యలమంచిలి కొత్తపేట ప్రభుత్వ హైస్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కోలాటంలో పాల్గొన్న విద్యార్థులకు క్రాఫ్ట్ టీచర్ అపర్ణ సర్టిఫికేట్స్ అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వైవి.రమణ పాల్గొన్నారు.

కె.కోటపాడు : స్థానిక అయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నెహ్రూ చిత్రపటానికి విద్యాసంస్థల డైరెక్టర్ నూర్జహాన్ నివాళులర్పించారు. విద్యార్థుల విద్యా, విజ్ఞాన దాయకమైన ప్రదర్శనలు, మహనీయుల వేశాధారణలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నక్కపల్లి:.స్థానిక రెసిడెన్షియల్ స్కూల్లో ప్రిన్సిపల్ సువర్ణ కుమారి నెహ్రూ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకుపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసారు. పెదబోదుగల్లం హైస్కూలు లో తెలుగు ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు.


గొలుగొండ: మండలంలోని ఏఎల్ పురం ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు రన్నింగ్, మ్యూజికల్ చైర్, ఫ్రాగ్ జంప్ వంటి ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నాగభూషణం, ప్రత్యేక ఉపాధ్యాయులు తమ్మిల మాణిక్యం పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : చెట్టుపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకల్లో నర్సీపట్నం కోర్టుల సముదాయ సీనియర్ జడ్జ్ పి సియాజ్ ఖాన్ పాల్గొని, నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.


ఎంవిపి కాలనీ : ఎంవిపి.కాలనీ, ఉషోదయ జంక్షన్ వద్ద గల కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా సెంచూరియన్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు హాజరై మాట్లాడారు. విద్యార్థులు మంచి లక్ష్యాలతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.సాయిలక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

హిడెన్ స్ప్రౌట్స్ స్కూల్‌కు నిత్యావసరాలు


ఉషోదయ ప్రాంతంలో ఉన్న హిడెన్ స్ప్రౌట్స్ మానసిక వికలాంగుల పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. వికలాంగ విద్యార్థులకు నిత్యావసర వస్తువులను గురుస్థానం ప్లే స్కూల్ యాజమాన్య ప్రతినిధి ఎస్.ఖాన్ అందించారు. ఈ కార్యక్రమంలో హిడెన్ స్ప్రౌట్స్ స్కూల్ ప్రతినిధి శ్రీనివాస్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



భీమిలి సన్‌స్కూల్‌లో విద్యార్థుల నృత్య ప్రదర్శన



ములగాడ వివేకానంద పాఠశాలలో విభిన్న వేషధారణలో పిల్లలు



హిడెన్ స్ప్రౌట్స్ స్కూల్‌కు నిత్యావసరాలను ఇస్తున్న ఖాన్

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ: నగరంలో గంజాయి విక్రయిస్తున్న ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. ఆరిలోవ పోలీసుల కథనం ప్రకారం...., శ్రీకాంత్ నగర్ డబల్ రోడ్డు వద్ద మొహమ్మద్ వల్లి గంజాయి అమ్ముతున్నాడని ముందస్తు సమాచారంతో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు. అతని వద్ద ఒక కేజీ గంజాయి లభించింది. విచారణలో అతడు ఇచ్చిన సమాచారం మేరకు అల్లిపురంలోని సాయి సరస్వతి రెసిడెన్సి లాడ్జి నెంబర్ 206 గదిలో గంజాయి అమ్ముతున్న కంచరపాలేనికి చెందిన కల్లేపల్లి దుర్గాప్రసాద్, ముంచంగిపుట్టు చెందిన పాంగి కవితలను అరెస్టు చేసి వారి నుండి మరొక కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రెండు కేజీల గంజాయిని సీజ్ చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఆరిలోవ ఇన్‌స్పెక్టర్ హెచ్.మల్లేశ్వరరావు తెలిపారు.

జివిఎంసి కమిషనర్‌తో చర్చలు ఫలవంతం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : మినిట్స్ ఒప్పందంపై జివిఎంసి కమిషనర్‌తో జరిపిన చర్చలు ఫలించాయని జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు పి.వెంకటరెడ్డి తెలిపారు. దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలపై జివిఎంసి కమిషనర్ పి.సంపత్‌కుమార్, ఎడిసి సోమన్నారాయణ, సిఎంఒహెచ్ కుమార్, ఇంజినీరింగ్ ఎస్‌ఇ కెవిఎన్ రవి, ఇతర అధికారులతో జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉరుకూటి రాజు, అధ్యక్షులు టి.నూకరాజు, వర్కింగ్ జనరల్ సెక్రెటరీ ఎం.వి ప్రసాదరావు, వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులు కె.వెంకటరావు, తదితరులు గురువారం చర్చలు జరిపారు. వాటి వివరాలను మీడియాకు వెల్లడించారు. జివిఎంసి పబ్లిక్ హెల్త్‌తో పాటు నీటి సరఫరా, యుజిడి పార్కులు, ఇతర అవుట్ సోర్సింగ్ సెక్షన్లలో కారుణ్య నియామకాలు, రిటైర్డ్ లేదా అనారోగ్యం పాలైన కార్మికుల బిడ్డలకు ఉపాధి కల్పించడానికి వచ్చే కౌన్సిల్‌లో ఎజెండాగా పెట్టి నియామకాలు చేపడతామని అంగీకరించారని తెలిపారు. నీటి సరఫరా విభాగంలోని టర్న్ కాక్, ఎలక్ట్రికల్ హెల్పర్లు, ఫిట్టర్ హెల్పర్లకు సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించుటకు గత కౌన్సిల్ సమావేశంలో వాయిదా పడిన ఎజెండాను డిసెంబర్‌లోకౌన్సిల్ ఏజెండాలో చర్చించి అమలు చేయనున్నారు. వెటర్నరీ విభాగం, ఆఫీస్, హౌస్ కీపింగ్ కార్మికులకు జీవో 36 అమలు చేయుటకు కౌన్సిల్లో అజెండాగా పెట్టడానికి అంగీకరించారన్నారు. యుజిడి విభాగంలో మిగిలిన 179 మంది కార్మికులకు జివో 36ను ఈ నెల నుంచి అమలు చేస్తారు. రిటైర్మెంట్ వయసు 62ఏళ్లకు పెంచనున్నారు.

పర్మినెంట్ ఉద్యోగుల వలే ఎస్టాబ్లిష్‌మెంట్‌ను ఏర్పాటు చేయడానికి అంగీకరించారని, రెండేళ్ల సబ్బులు, నూనెలు త్వరలో ఇస్తామని, మొత్తం అవుట్ సోర్సింగ్ కార్మికులకు పిఎఫ్ స్లిప్పులు, ఐడి బ్యాడ్జీలు, జీతం స్లిప్పులు ఇచ్చేందుకు అంగీకరించారని, పిఎఫ్ అక్రమాలకు పాల్పడిన ఆర్.డబ్ల్యూ.ఎ అధ్యక్షులపై చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. విలీన పంచాయతీ కాంట్రాక్టు కార్మికుల హైకోర్టు కేసు, కాంటాక్ట్ వర్కర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లోన్ రికవరీ, జిఒ 25 ప్రకారంక ఎక్స్‌గ్రేషియా నాలుగోవిడత అమలు, నీటి సరఫరా విభాగలో సెలవుల అమలు తదితరాలకు అంగీకరించినట్లు వివరించారు.

పచ్చదనం, పరిశుభ్రత పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి -భీమునిపట్నం :మండలంలోని చిప్పాడ గ్రామంలో దివీస్ సంస్థ అధ్వర్యంలో పచ్చదనం, పరిశుభ్రతపై స్థానిక జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులు గురు వారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించి, గెలుపొందిన 16 మంది విద్యార్థులకు రూ 20 వేలు విలువైన బహుమతులు అందజేశారు. ఎంఇఒ ఎం.శివరాణి, హెచ్‌ఎం రత్నం ఉపాధ్యాయులు రేఖ అప్పారావు, సిఎస్ఆర్ మేనేజర్ డి సురేష్‌కుమార్, ప్రతినిధి ఎ శ్రీనివాస్ పాల్గొన్నారు

అక్రమ నిర్మాణాల తొలగింపు

ప్రజాశక్తి -ఆనందపురం :మండలంలో వెల్లంకి పంచాయతీ బొడ్డపాలెం సర్వేనెంబర్ 278-1 అక్రమ నిర్మాణాలను గురువారం మండల తహశీల్దార్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు పోలీసుల రక్షణలో ఎంఆర్ఐ ఉమాదేవి, విఆర్ఒ రామకృష్ణ జెసిబి సహాయంతో తొలగించారు, ప్రభుత్వ స్థలాలు ఎవరైనా ఆక్రమిస్తే, చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వైభవంగా బంగారమ్మ రథోత్సవం

ప్రజాశక్తి-పద్మనాభం:. మండలంలోని పాండ్రంగి గ్రామంలో బంగారమ్మ గ్రామదేవత పండుగ అనుపోత్సవం ఘనంగా నిర్వహించారు. రేలారే రేలా, కోలాటం, కోయడ్యాన్స్‌లు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలతో బంగారమ్మ రథోత్సవం కనులపండుగగా సాగింది. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

సేంద్రీయ ఉత్పత్తులతోనే ఆరోగ్యం

● జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి-ఆనందపురం: ప్రకృతి వ్యవసాయ విధానంలో సేంద్రీయ ఎరువులతో పండించిన పంట ఉత్పత్తులతోనే ఆరోగ్యానికి మేలు కలుగుతుందని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని తర్లువాడ పంచాయతీ ఎస్‌సి.కాలనీని అనుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త చేయూతతో మన్యం రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పండ్లు, కూరగాయల సేకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళా రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో మాట్లాడారు. కేంద్రంపని తీరు, వారి అవసరాలను తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని భరోసానిచ్చారు..వివిధ రకాల పండ్లు, కూరగాయల ఉత్పత్తి, సేకరణ, మార్కెటింగ్ వివరాలను కలెక్టర్‌కు కేంద్ర నిర్వాహకురాలు బిందు వివరించారు.కార్యక్రమంలో ఎంపిపి డాక్టర్ మజ్జి శారదా ప్రియాంకా, మజ్జి వెంకట్రావు, తర్లువాడ సర్పంచ్ బిఆర్‌బి.నాయుడు, ఎంపిడిఒ డాక్టర్ జానకి , జిల్లా ఉద్యానశాఖ అధికారి కె. సత్యనారాయణ, డిడి. మన్మధరావు, స్వాతి, వ్యవసాయ శాఖ డిపిఎం. మోహనరావు, ప్రకృతి వ్యవసాయ శాస్త్ర వేత్త కొంగర రమేష్, టిడిపి నాయకులు తట్రాజు అప్పారావు, కణమాం సర్పంచ్ ఆబోతు అప్పలరాము, పంచాయతీ కార్యదర్శి ధనుంజయరావు, విఆర్‌ఒ. అనూష, ఉద్యానవన అసిస్టెంట్ దీపిక పాల్గొన్నారు.



సేంద్రీయ పంట ఉత్పత్తులను పరిశీలిస్తున్న కలెక్టర్

భెల్ జిఎంను కలిసిన ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నేతలు



భెల్ జిఎం సుబ్రహ్మణ్యాన్ని అభినందిస్తున్న కార్మిక నేతలు

ప్రజాశక్తి-గాజువాక : విశాఖ భెల్ యూనిట్ నూతన జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యంను ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి, అభినందనలు తెలిపారు. హైదరాబాద్ యూనిట్ నుంచి విశాఖకు బదిలీపై వచ్చి జిఎంగా విధుల్లో చేరారు. ఈనెల 24న ఉద్యోగ విరమణ చేయనున్న ప్రస్తుత ఇడి ఎస్.జితేందర్‌రెడ్డి స్థానంలో సుబ్రహ్మణ్యం ఇడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. జిఎంను కలిసిన వారిలో ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నేతలు జిటివి. ప్రకాష్, వి.బాబూరావు, ఆర్ జనార్ధనరావు, సీతమ్మనాయుడు, వి ఆనందరావు, అల్లు అప్పారావు, మురళీశ్వరరావు, డి చిట్టిబాబు ఉన్నారు.

కుళాయిలు ఏర్పాటుచేయాలని ధర్నా

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 14వ వార్డు, ఆర్‌కె.నగర్ కాలనీలో మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మూడవ జోనల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. జెడ్‌సికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. దీనిపై జెడ్‌సి స్పందిస్తూ, సమస్య సత్వర పరిష్కారానికి చర్యలు చేపడతానని హామీనిచ్చారు. సిపిఎం విశాఖ జిల్లా నాయకులు రాజు, కంచరపాలెం జోన్ నాయకులు అప్పలరాజు, జ్యోతి శాంతమ్మ పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సుకు 45 దరఖాస్తులు

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పెంట పంచాయతీలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 45 దరఖాస్తులు వచ్చినట్లు రీసర్వే డిటి వరలక్ష్మి తెలిపారు.స్థానిక సర్పంచ్ బోధల పావని అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో పట్టాదారు పేరు మార్పునకు 27,కొరిలేషన్ కొరకు1, విస్తీర్ణం సవరణకు11, ఇతర భూవివాదాల పరిష్కారానికి 6 దరఖాస్తులు వచ్చాయి. ఉప సర్పంచ్ అనుములుశెట్టి తాతాజీ, ఎంఆర్ఐ శ్యామల, మండల సర్వేయర్ రామారావు, సచివాలయ సర్వేయర్ లలిత, విఆర్‌ఒ అప్పలరాజు పాల్గొన్నారు

దేవాలయ నిర్మాణానికి సహకరించాలి

ప్రజాశక్తి -పద్మనాభం : నిధుల కొరతతో శ్లాబు వరకు నిర్మాణం పూర్తయిన అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి దాతల సహకారం అందించాలని కన్యకా పరమేశ్వరి దేవాలయం కమిటీ సభ్యులు కోరారు. పద్మనాభం గ్రామంలో కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం జరుగుతోందని, దీన్ని పూర్తిచేసేందుకు మరో రూ.50లక్షలు అవసరమన్నారు. ధన, వస్తురూపేణా దాతలు విరాళాలిచ్చి సహకరించాలని కోరారు. 99496 30359, 98496 70559 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

అయ్యప్ప స్వామి గుడికి రూ.లక్ష విరాళం



కణమాంలో విరాళం అందజేస్తున్న సుభాష్‌చంద్రబోస్

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలోని కణమాం అయ్యప్ప స్వామి గుడి నిర్మాణానికి శ్రీ మహాలక్ష్మి కల్చరల్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్‌చంద్రబోస్ గురువారం రూ. లక్ష విరాళాన్ని అయ్యప్ప భక్తులకు అందించారు.కార్యక్రమంలో బోస్ సోదరులు కుమారస్వామి, కనుమాం సర్పంచ్ అప్పల రాము టిడిపి నాయకులు కోరాడ వైకుంఠం, ఎర్ర రాము,అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

జీవించే హక్కును హరిస్తే ఉపేక్షించం


● సముద్ర తీరం కబ్జాపై మత్స్యకారుల హెచ్చరిక : భీమిలిలో భారీ ర్యాలీ



జెడ్‌సికి వినతిపత్రం ఇస్తున్న మత్స్యకారులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : అనాదిగా సముద్రాన్నే నమ్ముకుని జీవిస్తున్న తమను, సముద్రానికి దూరం చేసే ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడనాడాలని డిమాండ్ చేస్తూ గురువారం భీమిలిలో ప్లకార్డులతో మత్స్యకారులు భారీ ర్యాలీ నిర్వహించారు. జివిఎంసి మూడో వార్డు ఎగువ పేట గ్రామ ముఖద్వారం నుంచి ప్రభుత్వాసుపత్రి, గంటస్తంభం మీదుగా ఒకటో జోన్ కార్యాలయానికి ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. జెడ్‌సి పిల్లి ప్రేమప్రసన్నవాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సభలో మత్స్యకార నాయకులు మాట్లాడుతూ, కాలుష్య కారక పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వరాదని, ఇప్పటికే ఉన్న పరిశ్రమల కాలుష్యాన్ని నియంత్రించాలని కోరారు. ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు చేయాలని, సిఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించి తీరంలో ఏర్పాటుచేసిన హోటళ్లు, రిసార్టులు, బార్ అండ్ రెస్టారెంట్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మత్స్యకార శ్మశానవాటిక స్థలంలో బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు అనుమతులు రద్దు చేయాలన్నారు. మత్స్యకారుల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో ఎగువపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు గంటా నూకరాజు, ఫిషింగ్ బోట్ల అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పిసి అప్పారావు, అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు, 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండలరావు, మత్స్యకార ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులు చెన్నా దాసు, కారి అప్పారావు, చురకల రమణ, మైలపల్లి షణ్ముఖరావు, అల్లిపిల్లి నరసింగరావు, పలు గ్రామాల మత్స్యకారులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు



దుస్తులు అందజేస్తున్న కార్పొరేటర్ హేమలత

ప్రజాశక్తి -మధురవాడ : విజయవాడ వరద సహాయకచర్యల్లో పాల్గొన్న పారిశుధ్య కార్మికులకు జివిఎంసి సమకూర్చిన దుస్తులను ఐదోవార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కాకర శ్రీనివాస్ గురువారం అందజేశారు.. కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ టిడిపి బిసి సెల్ అధ్యక్షులు నమ్మి శ్రీనివాస్, నాయకులు జోగేశ్వర పాత్రో, కొత్తల శ్రీనివాస్ పాల్గొన్నారు.

జాతీయ బేస్‌బాల్ పోటీలకు వేణుగోపాల్

ప్రజాశక్తి -ఆనందపురం :జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు రామవరం హైస్కూల్ విద్యార్థి పి వేణుగోపాల్ అర్హత సాధించాడని పిఇటి నారాయణమూర్తి తెలిపారు. ఈనెల 9 నుండి 11 వరకు గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలోఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడన్నారు. గురువారపాఠశాలలో జరిగిన కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎర్ర పైడిరాజు విద్యార్థిని అభినందిస్తూ, జాతీయస్థాయి పోటీలకు వెళ్లేందుకు రూఐదువేలు ఆర్థిక సాయం అందజేశారు. హెచ్‌ఎం నాగమణి, ఎంపిటిసి గొలగాని కృష్ణ, పాఠశాల ఛైర్మన్ రామచంద్ర ఉన్నారు.

సేవా కార్యక్రమాలతో నగేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -మధురవాడ : పిఎన్‌బి కన్‌స్ట్రక్షన్స్ అధినేత పోతిన నగేష్ జన్మదిన వేడుకలను గురువారం సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. ఎండాడలోని విశాఖ అంధుల పాఠశాల, మధురవాడ ద్రోణంరాజు కళ్యాణ మండపం సమీపంలోని వైజాగ్ ఓల్డేజ్ హోం, స్థానిక అనాథాశ్రమ పిల్లలు, వృద్ధులు, వికలాంగులకు పోతిన నగేష్, తన సతీమణి హాసినితో కలిసి ప్రత్యేక వంటకాలతో భోజనాన్ని సమకూర్చారు.

అంధుల పాఠశాలలో కేక్ కట్ చేసి వారికి పంచిపెట్టారు. తనతండ్రి నాయుడుబాబు స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని, ఏటా ఇలాగే సేవా కార్యక్రమాలతో తన జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందని నగేష్ అన్నారు.

ఐఎంయులో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి- ములగాడ : రక్తదానానికి యువత ముందుకు రావాలని ఇండియన్ మారిటైం యూనివర్సిటీ విశాఖపట్నం క్యాంపస్ డైరెక్టర్ ఆచార్య వికె.కేశవదేవ్ అన్నారు. గురువారం ఇండియన్ మారిటైం యూనివర్సిటీ వ్యవస్థాపక దినోత్సవంసందర్భంగా ఎఎస్ రాజా వాలంటరీ బ్లడ్‌బ్యాంక్ సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించి, 75 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. నేవల్ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి డాక్టర్ షీజా జనార్దన్, ఎన్ఎస్ఎస్ డిపిఒ ఇపిఎస్. భాగ్యలక్ష్మి, డాక్టర్ అరుణ, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు శ్రీనివాసరావు, మణిభూషణ్, చలపతిరావు, బాబాజీ, ఐఎంయు. అధ్యాపకులు విద్యాసాగర్, డాక్టర్ పవన్ పాల్గొన్నారు.

'అవంతి'లో వర్క్‌షాప్ ప్రారంభం

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో బ్రెన్ ఓ విజన్ సహకారంతో నాలుగు రోజుల వర్క్‌షాప్ గురు వారం ప్రారంభమైంది.వివిధ అంశాలపై రిసోర్స్‌పర్సన్ వి సాయి పవన్, కన్వీనర్ శ్రీ లక్ష్మి అవగాహన కల్పించున్నారు. వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు

ప్రజారోగ్య సమస్యగా మధుమేహం

● జిమ్‌సర్, గాయత్రి విద్యాపరిషత్‌లో అవగాహన ● ఆనందపురంలో ఆర్‌ఎంపిల ర్యాలీ

ప్రజాశక్తి- మధురవాడ :ప్రజారోగ్య సమస్యగా మధుమేహ వ్యాధి మారిందని, దీనిపై ప్రజలలో అవగాహన, ముందస్తు జాగ్రత్తలు, ప్రత్యేక శ్రద్ధ ద్వారా తిరిగి ఆరోగ్యకరమైన జీవితం పొందవచ్చని జిమ్‌సర్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి, జిమ్సర్ వైద్యకళాశాల డీన్ డాక్టర్ ఎస్.పి.రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వసంతకుమార్ అన్నారు. గురువారం ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా జిమ్‌సర్ ఆధ్వర్యంలో రుషికొండ తీరంలో ఉచిత మధుమేహ వ్యాధి పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దేశంలో 7.70కోట్ల మంది మధుమేహ వ్యాధితో బాధ పడుతుండగా, మరో రెండున్నర కోట్ల మంది ఈ వ్యాధికి చేరువలో ఉండడం ఆందోళనకర విషయమన్నారు. సకాలంలో మధుమేహ వ్యాధికి చికిత్స తీసుకోకుంటే, నరాలు దెబ్బతినడం, కనుచూపు కోల్పోవటం, మూత్రపిండ సమస్యలు, హృద్రోగ సమస్యలు వస్తాయన్నారు. మధుమేహ వ్యాధికి జిమ్‌సర్‌లో సమర్థవంతమైన చికిత్స అందిస్తున్నామన్నారు. గీతం ఉచిత మధుమేహవ్యాధి నిర్ధారణ పరీక్షలకు మంచి స్పందన లభించింది.

గాయత్రి విద్యాపరిషత్‌లో...

గాయత్రి విద్యాపరిషత్ వైద్య కళాశాలలో సాధారణ వైద్యవిభాగం హెచ్‌ఒడి డాక్టర్ ధర్మారావు ఆధ్వర్యంలో మధుమేహవ్యాధిపై అవగాహన కల్పించారు. మధుమేహ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉచిత వైద్యశిబిరం నిర్వహించి, 200మంది రోగులకు వైద్యసేవలు అందించారు. మధుమేహాన్ని ముందుస్తుగా గుర్తిస్తే నియంత్రణ సాధ్యమని వివరించారు.గాయత్రి విద్యాపరిషత్ కార్యదర్శి ప్రొఫెసర్ సోమరాజు, డీన్ డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతూ ఆర్‌ఎంపిల ప్రచారం

ఆనందపురం : ప్రపంచ మధుమేహ వ్యాధి నివారణదినోత్సవ సందర్భంగా ఉత్తరాంధ్ర ఆర్‌ఎంపి, సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఈ వ్యాధిపై అవగాహనకు కరపత్రాల పంపిణీ ర్యాలీ చేశారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ గంగునాయుడు మాట్లాడుతూ, ప్రభుత్వపరంగా టిబి, ఇతర వ్యాధులకు ఉచిత వ్యాక్సిన్లు పిహెచ్‌సిల్లో అందుబాటులో ఉన్నాయని, డిసెంబర్ నెలాఖరులోగా 18ఏళ్ల నిండినవారు వేయించుకోవాలన్నారు.ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపకులు జంగం జోషి, కోశాధికారి పచ్చిపులుసు కనకారావు, మండల అధ్యక్షుడు పి.సుధాకర్ రెడ్డి, వినోద్, భాస్కరరావు, స్వామినాయుడు, నాగేశ్వరరావు, జి. రఘు పాల్గొన్నారు.



గీతంలో అవగాహన కల్పిస్తున్న ప్రోవిసి గీతాంజలి

జిల్లా పారిశ్రామికాభివృద్ధికి చర్యలు

- పరిశ్రమలలో భద్రత ప్రమాణాలు పాటించాలి

- కలెక్టర్ విజయ కృష్ణన్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి, పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు సత్వరమే తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం జరిగింది. గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను అధికారులు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం కోసం ఏపి ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధి విధానం-2024-29, ఎంఎస్ఎంఇ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ పాలసీ-2024-29, ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ-2024-29 రూపకల్పన ప్రక్రియ చేపట్టిందని చెప్పారు. పరిశ్రమల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ఉత్పత్తి అవుతున్న పారిశ్రామిక, ఎంఎస్ఎంఈ యూనిట్లలో ఉత్పత్తులను డిజిటల్ కామర్స్ విధానంలో అమ్మకాలు ప్రోత్సహించుటకు, అన్ని రకాల సేవలను ఒకే చోట అందించుటకు రూపొందించిన ఓపెన్ నెట్వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ నందు తమ ఉత్పత్తులను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో అనకాపల్లి, నక్కపల్లి, పరవాడలో ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణానికి అవసరమైన భూమి సేకరించాలన్నారు. రెడ్ క్యాటగిరిలో గల 190 పరిశ్రమలకుగాను ఇప్పటివరకు 40 పరిశ్రమలలో సేఫ్టీ ఆడిట్ నిర్వహించినట్లు చెప్పారు. మిగిలిన పరిశ్రమలలో వెంటనే తనిఖీలు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమ శాఖ జిఎం నాగ రాజారావు, డిఆర్‌డిఎ పిడి శచీదేవి, అగ్నిమాపక శాఖ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రమణారావు ఆశయాలను కొనసాగించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

వార్తా వ్యవస్థాపక నాయకులు ఎవి.రమణారావు ఆశయాలను కొనసాగించాలని రైతు సంఘం నాయకులు జి.నాయనబాబు, కే.తేలయ్యబాబు అన్నారు. అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో గురువారం జరిగిన రమణారావు 4వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి నాయనబాబు, తేలయ్యబాబు పూలమాల వేసి నివాళిలర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖలో పియర్ లెస్‌లో సాధారణ ఉద్యోగి అయినప్పటికీ యూనియన్‌కి జాతీయ కార్యదర్శిగా బాధ్యత చేపట్టారన్నారు. విశాఖలో మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం అపార్ట్మెంట్ అసోసియేషన్లను ఐక్యపరచడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సాహితీ వేత్త కాకపోయినా సాహితీ వేత్తలను ఒకే వేదిక పైకి తెచ్చారన్నారు. కార్యక్రమం సిపిఎం అనకాపల్లి మండల కన్వీనర్ గంటా శ్రీరామ్. నాయకులు బి.ఉమా మహేశ్వరరావు, కె.ఈశ్వరరావు, అల్లు రాజు, సుభాషిణి, చలపతి, రమణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

స్వాట్‌ను ఉపసంహరించుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి-పరవాడ : కార్మికుల ఆందోళనలను అణిచివేయడానికి ఏర్పాటు చేసిన ప్రత్యేక దళాన్ని (స్వాట్)ను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలో కార్మికులు, ప్రజలు తమ సమస్యలపై నిరసన తెలియజేసే హక్కు ఉందని, ఉగ్రవాదులను అణిచివేసినట్లు కార్మిక పోరాటాలను అణచడానికి స్వాట్ అనే దళాన్ని 30 మందితో ఏర్పాటు చేసినట్లు అనకాపల్లి జిల్లా ఎస్పి ప్రకటించడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో అనేక రాయితీలను ప్రకటించి, ప్రభుత్వ ఆస్తులను కట్టబెడుతుందని, వచ్చిన కంపెనీలు కార్మికుల చట్టాలు అమలు చేయకుండా, తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రశ్నించే కార్మిక వర్గాన్ని గొంతు నొక్కడానికి ఈ స్వాట్ దళాన్ని ఏర్పాటు చేయడం దుర్మార్గమన్నారు.

గవర కార్పొరేషన్ డైరెక్టర్‌గా గంగాధర్



ప్రజాశక్తి-చోడవరం : రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్‌గా చోడవరం మండలం రాయపురాజుపేట గ్రామానికి చెందిన బొడ్డేడ నాగ గంగాధర్ ప్రభుత్వం నియామకం చేసింది. గంగాధర్ ఉన్నత చదువులను అభ్యసించి రాజకీయాలపై మక్కువతో టిడిపిలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం గంగాధర్ టిడిపి మండల అధ్యక్షుడిగా ఉన్నారు. గతంలో రాయపురాజుపేట గ్రామానికి సర్పంచిగా కుటుంబీకులు పనిచేశారు. గంగాధర్‌కు డైరెక్టర్ పదవి రావడంతో మండలంలో పలువురు అభినందించారు. తనకు డైరెక్టర్ పదవి రావడానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజుకు గంగాధర్ కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు ఉషోదయ విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి-చోడవరం : స్థానిక ఉషోదయ డిగ్రీ కళాశాల బీఎస్సీ కంప్యూటర్స్ ప్రథమ సంవత్సరంలో చదువుతున్న చెల్లిబోయిన మౌనిక ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన ఇంటర్-కాలేజీ జూడో టోర్నమెంట్లో ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికైంది. ప్రతిభ కనబర్చిన మౌనికను ఉషోదయ విద్యా సంస్థ చైర్మన్ జె.రమణాజీ, కరస్పాండెంట్ జె.కృష్ణకుమారి, డీన్ ఎస్.వెంకటవాసు, ప్రిన్సిపల్ ఎస్.ఎన్.నాయుడు, వైస్ ప్రిన్సిపల్ పి.దొరబాబు అధ్యాపకులు అభినందించారు.

మధుమేహం పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : మధుమేహం వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండడం ద్వారా తమ ఆరోగ్యాన్ని పదికాలాలపాటు కాపాడుకోవచ్చని ప్రముఖ ఆయుష్ వైద్యురాలు కె.లావణ్య అన్నారు. ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా ఎన్టీఆర్ ఆయుష్ వైద్యాలయంలో గురువారం మధుమేహాన్ని ఆయుర్వేద వైద్య విధానంలో నియంత్రించడం, తీసుకోవలసిన జాగ్రత్తలపై రోగులకు వివరించారు. అనంతరం యోగ నిపుణురాలు చంద్రిక, యోగ అభ్యాసకులు పెంటకోట శ్రీనివాసరావు మధుమేహాన్ని నియంత్రించే ఆసనాలను చేసి చూపించారు.

మధుమేహంపై ర్యాలీ

ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, అనకాపల్లి వాకర్స్ క్లబ్, వాసవీ క్లబ్ సంయుక్తంగా గురువారం అనకాపల్లి రింగ్ రోడ్ జంక్షన్ నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్, రోటరీ, వాసవి, వాకర్ క్లబ్ ప్రతినిధులు పిళ్లా హర శ్రీనివాసరావు, డాక్టర్ ఎం. రాకేష్, ఎస్ రాజేష్, డి.అనిల్, కెవి సత్యనారాయణ, బి గంగరాజు, భీశెట్టి రామకృష్ణ, యల్లపు సాంబశివరావు, రాపేటి నారాయణ రావు, డాక్టర్స్ డిడి నాయుడు, జి శేషుకుమార్, సీఏ విజయకుమార్ పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన సురేంద్ర

ప్రజాశక్తి-అనకాపల్లి : అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా, ఐటీ, శాఖ మంత్రి నారా లోకేష్‌ని ఆయన ఛాంబర్‌లో ఏపి రాష్ట్ర గవర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర మర్యాదపూర్వకంగా కలిసారు. గవర కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. మల్ల సురేంద్రను లోకేష్ అభినందించారు.

ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు రూపొందించాలి

ప్రజాశక్తి-సబ్బవరం : ప్రజల భాగస్వామ్యంతో పంచాయితీల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్.శిరీషారాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలకు జరిగిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గ్రామస్తులు సమన్వయంతో పంచాయతీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఎంపిపి బోకం సూర్యకుమారి మాట్లాడుతూ పంచాయితీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. డిపిఆర్‌సి కోఆర్డినేటర్ నాగలక్ష్మి, ఎంపీడీవో పి.పద్మజ, ఈఓపిఆర్‌డి చైతన్య, ఏఓ శివప్రసాద్ నారాయణ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. మరో వైపు ఈ శిక్షణకు మహిళా సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు బదులుగా వారి కుటుంబంలోని పురుషులు (సూపర్ ప్రజాప్రతినిధులు) హాజరయ్యారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రోటోకాల్ ఉన్న వారికే అధికారిక సభలు, సమావేశాలకు ప్రవేశం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు మండల పరిషత్తు సమావేశంలో ఆదేశించినప్పటికీ వాటిని బేఖాతరు చూస్తూ అధికారులు సూపర్ ప్రజాప్రతినిధులకు ప్రవేశం కల్పించడం గమన్నార్హం. ఇప్పటికైనా అధికారులు తమ పద్ధతి మార్చుకొని పంచాయితీ రాజ్ వ్యవస్థను గాడిలో పెట్టాల్సిన అవసరం ఉందని పలువురు భావిస్తున్నారు.

ఇంధన సంరక్షణపై చిత్ర లేఖనం

ప్రజాశక్తి-పరవాడ : ఎన్‌టిపిసి సింహాద్రి ఆధ్వర్యంలో ఇంధన సంరక్షణపై జాతీయ అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా చిత్రలేఖనం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఏపిలోని వివిధ జిల్లాల విద్యార్థుల నుండి 850కి పైగా సృజనాత్మక సమర్పణలు ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయంలోని ఫైన్ ఆర్ట్స్ విభాగానికి చెందిన ఒక ప్రముఖ జ్యూరీ ప్రచారం యొక్క సందేశాన్ని సమర్థవంతంగా తెలియజేసే అసాధారణమైన భాగాలను గుర్తించి, చిత్రాలను విశ్లేషించింది. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్‌సిఎస్ఆర్ మేనేజర్ కెపి రావు, సిఎస్ఆర్‌హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ శివం ప్రతాప్ సింగ్ పాల్గొన్నారు.

జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు



దేవరాపల్లి మండలంలో సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో గురువారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. యువత అధిక సంఖ్యలో సభ్యులుగా చేరారు. దేవరాపల్లి సమీపంలోని సంతోటలో గ్రామశాఖ అధ్యక్షులు గొర్లి దేవుళ్ళు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. టిడిపి సీనియర్ నాయకులు ఎల్లేటి కరుణాకరరావు, గాలి రవికుమార్ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కాశీపురం, ఎం.అలమండ, తారువ గ్రామాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, పోతల పాత్రు నాయుడు, అల్లు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మునగపాక : స్థానిక మెయిన్ రోడ్లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సాయి కృష్ణ ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఎర్ర వెంకయ్యవీధి, వేగివారివీధిలో సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జిలు కాండ్రేగుల పరదేశి నాయుడు, విల్లూరి నూక నర్సింగరావు, నాయకులు పెంటకోట శ్రీరామ్మూర్తి, వేగి దేవతనాయుడు, విల్లూరి సాయిరాం పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని బంగారయ్యపేట గ్రామంలో గురువారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉల్లింగల రమేష్, ఆంధ్ర ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నక్కపల్లి : మండలంలోని చురుగ్గా టిడిపి సభ్యత్వాలు నమోదు చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. నక్కపల్లి లో గాంధీనగర్ కాలనీలో గురువారం ముమ్మరంగా సభ్యత్వాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అడ్డూరి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.



మునగపాకలో ..

ఘనంగా మరిడిమాంబ పండగ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలో గల రాజాం గ్రామంలో మరిడిమాంబ అమ్మవారి పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు గురువారం అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామానికి చెందిన పలువురు నాయకులు మాజీ ఎంపీటీసీ మరిసా సతీష్, మరిసా నరేష్ సర్పంచ్ మరిసా నాని తదితరులు ఎమ్మెల్యేను సన్మానించారు. టిడిపి సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే రాజు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరావు, కోరుకొండ రవికుమార్, దొంకిన అప్పలనాయుడు, కోట సత్యనారాయణ, దొడ్డి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

జలవనరుల శాఖ మంత్రికి వినతి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట మండలం మంగళాపురం ఆనకట్ట పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నూతన ఆనకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివ నిమ్మల రామానాయుడుకు కూటమి నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ చోడవరం ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు, బిజెపి నాయకులు ఈర్లె శ్రీరామమూర్తి మాట్లాడుతూ మంగళాపురం ఆనకట్ట కూలిపోవడంతో దాదాపు 3 వేల ఎకరాల సాగు భూమికి నీరు అందని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎడమ కాలువ కింద ఉన్న కుమందన్‌పేట, విజయరామరాజు పేట, మంగళాపురం, కుడి కుడి కాలవ కింద ఉన్న దండి సురవరం, కట్టువాని అగ్రహారం, దిబ్బపాలెం, లక్ష్మీపురం, నరసయ్యపేట తదితర ఎనిమిది గ్రామాలకు తాగునీటి సరఫరాపై తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డిఎస్ నాయుడు, తుమ్మపాల రమేష పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న జనసేన నేత రాజు తదితరులు

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-కె.కోటపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 300 మంది విద్యార్థులకు జనసేన నాయకులు గురువారం నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు గోపి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే కాలంలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో సూరిశెట్టి మహేశ్వరరావు, గోనె రాజేష్, బొడ్డు శ్రీను, వెంకట్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

60 మంది కంటి పరీక్షలు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని ఏ భీమవరం గ్రామంలో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఆప్తాలమిస్టులు సిద్దు అశోక్ ఫీల్డ్ సిబ్బంది సంతోషి భూపతి 60 మంది కంటి రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 10 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేసి వారిని విశాఖపట్నంలోని ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తర్రా సన్యాసమ్మ, తాడి రమణ, తర్రా శేషు, కోమార గంగునాయుడు, తర్రా నారాయణరావు పాల్గొన్నారు.

పిఎం సూర్యఘర్ యోజన పథకంపై అవగాహన

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని గుల్లేపల్లిలో సూర్యఘర్ యోజన పథకంపై ఎపిఈపిడిసిఎల్ ఆధ్వర్యంలో గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంపిపి బోకం సూర్యకుమారి రామునాయుడు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ప్రభుత్వం సబ్సిడీపై అందించే సోలార్ రూఫ్ టాప్ ఉపయోగాలను వివరించారు. ఎడిఈ నిర్మిక్షన్ అంబేద్కర్ మాట్లాడుతూ సోలార్ విద్యుత్‌ను తక్కువ ఖర్చుతో పొందవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఓ పి.పద్మజ, సర్పంచ్ బండారు మంగ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలి

ప్రజాశక్తి-యలమంచిలి : యలమంచిలిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ శివాజీ డిమాండ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ యలమంచిలి కేంద్రంగా ఉన్న ఏరియా ఆసుపత్రి మెయిన్‌రోడ్డు నుండి ఊరు మారుమూల ప్రాంత శివారుకి మారిందని, రవాణా సౌకర్యం లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందులన్నీ దృష్టిలో ఉంచుకొని ఖాళీగా ఉన్న పాత ప్రభుత్వ ఆసుపత్రి స్థలంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని డిమాండ్ చేశారు.

రహదారి భద్రతపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-యలమంచిలి : విద్యార్థులు రహదారి జాగ్రత్తలపై దృష్టి సారించాలని ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు అన్నారు. స్థానిక పూర్ణసాయి విద్యాసంస్థల్లో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపకూడదన్నారు. వాహనం నడిపే వారంతా ఫిట్‌నెస్ సరిచూసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలు సేవించి వాహనాలు నడపరాదన్నారు. కార్యక్రమంలో పూర్ణసాయి విద్యాసంస్థల ప్రిన్సిపాల్, పాల్గొన్నారు.

దీర్ఘకాలిక రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-మునగపాక : దీర్ఘకాలిక రోగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విమలగిరి అన్నారు. స్థానిక సచివాలయం 1-2 పరిధిలో 18 సంవత్సరాలు పైబడిన వారికి గురువారం ఎన్సిడి 3.0 స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న జీవన విధానంలో మధుమేహం, బిపి, క్యాన్సర్ వంటి వ్యాధులను ఈ పరీక్షల ద్వారా ప్రాథమిక దశలోనే గుర్తించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని నూతనగుండుపాలెం గ్రామంలో తాళ్లపాలెం పిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ యు.రమేష్ ఆధ్వర్యంలో గురువారం ఎన్‌సిడి 3.0 సర్వే ప్రారంభించారు. అనంతరం కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వి.వి.సుబ్బారావు, ఆరోగ్య బోధకులు ఎం.ఎస్.వి. ప్రసాద్, హెల్త్ సూపర్‌వైజర్ కెఎన్ఆర్‌కె.నరసింహారావు, ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రీ సర్వే సమస్యలపై అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలో గల కొండంపూడి గ్రామంలో గురువారం జరిగిన రెవెన్యూ గ్రామసభలో తహశీల్దారు ఎం.లక్ష్మి రైతుల నుండి రీ సర్వే సమస్యలపై అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు, స్థానిక సర్పంచ్ ఆది సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఎ.సత్యనారాయణ, పాల సంఘం అధ్యక్షులు దొండా శ్రీను, వీఆర్వో శంకర్రావు, సర్వేయర్ శాంతి పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



మాట్లాడుతున్న తుమ్మపాల స్కూల్ కమిటీ చైర్మన్ బలరాం

ప్రజాశక్తి- విలేకర్ల యంత్రాంగం

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలు గ్రంథాలయాల్లో తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనకాపల్లి : తుమ్మపాల శాఖాగ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నెహ్రూ పటానికి పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో హైస్కూల్ కమిటీ చైర్మన్ పి.బలరాం, స్థానిక నాయకులు కొణతాల నర్సింగరావు, ఎవివి సత్యనారాయణ, పీవీ అప్పారావు, గ్రంథాలయ అధికారి కొసనం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అనకాపల్లి శాఖవీధి ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో స్థానిక సబ్ జైల్ సూపరింటెండెంట్ అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బల్లా నాగభూషణం, గ్రంథాలయాధికారి కె.శ్రీనివాసరావు, విశ్రాంత అధ్యాపకులు జిఎల్ఎన్.శాస్త్రి, విశ్రాంత లైబ్రేరియన్ కొణతాల రామారావు పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక సబ్బవరం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను సబ్బవరం మేజర్ పంచాయతీ సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వి.శిరీషకుమారి, ఎంపీటీసీ వై.రాము, ఉపాధ్యాయులు పాణి, సింహాద్రప్పుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

మునగపాక : స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభయ్యాయి. ఎంఇఒ వేణుగోపాలరావు, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు హైస్కూలు ఆవరణలో సరస్వతి దేవి, నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎల్వి.రమణ, సిఆర్పి బి.అచ్యుత కృష్ణ, విశ్రాంత హెచ్ఎం పెంటకోట తులసిరావు, రిటైర్డ్ గ్రంథాలయ అధికారి నాగేశ్వరరావు, ప్రియదర్శిని పాఠశాల కరస్పాండెంట్ వి.వీరునాయుడు పాల్గొన్నారు.

యలమంచిలి : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని యలమంచిలి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ బి.చంద్రశేఖర్ ఆవిష్కరించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల అధ్యాపకులు పి.ఎస్.జగ్గారావు, డి.వెంకట్రావు, రిటైర్డు వైస్ ప్రిన్సిపాల్ ఆడారి పూరీ జగన్నాథ్, రిటైర్డు ఉపాధ్యాయులు షేక్ అబ్దుల్లా, గ్రంథాలయాధికారి వి.ఆనంద్ పాల్గొన్నారు.

పరవాడ : పరవాడ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో శాఖ గ్రంథాలయం రికార్డు అసిస్టెంట్ కె.వి.లక్ష్మణరావు, పద్యకవి కాండ్రేకుల వెంకట్రావు, జంగాల నాగేశ్వరరావు, ప్రసాద్ పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాల అధికారి ఎం.పద్మావతి జెడ్పి హైస్కూల్ హెచ్ఎం బోకం సన్నిబాబు, పంచాయతీ కార్యదర్శి సురేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి నివాళు లర్పించారు.

బుచ్చయ్యపేట : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయాధికారి వి.కృష్ణారావు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఎంపీపీ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

పెందుర్తి : స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా మహాత్ముని, నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ శరగడం నరసింహమూర్తి, మాజీ కార్పొరేటర్ శరగడం చిన్న అప్పలనాయుడు, గ్రంథాలయ అధికారి బి.సూర్యకళ, వేగి దివాకర్, అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ పెతకంశెట్టి భూలోకరావు తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం : స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. లైబ్రేరియన్ ఎస్.మహేష్ ఆధ్వర్యంలో పండిట్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వి చంద్రశేఖర్, మైలపల్లి లక్ష్మణరావు, మరగడ రామకృష్ణ, టి.భీమారావు, ఎస్ ఆనందరావు, ఆనంద్, పి రాజేంద్ర ప్రసాద్ వర్మ పాల్గొన్నారు. తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ బి మురళీకృష్ణ, హెచ్ఓడిలు పాల్గొన్నారు.

సుందరయ్య విజ్ఞాన కేంద్ర గ్రంథాలయంలో..

మునగపాక : మండలంలోని గవర్ల అనకాపల్లి గ్రామంలో గల సుందరయ్య విజ్ఞాన కేంద్రం గ్రంథాలయం వద్ద గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా నెహ్రూ, పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటాలకు గ్రామ పెద్దలు దొడ్డి కోటేశ్వరరావు, ఆళ్ల మహేశ్వరరావు, సిఐటియు నాయకులు వివి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బాలోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 14 నుంచి 20వ తేదీ వరకు విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పెంటకోట జోగినాయుడు, దాడి శ్రీనివాసరావు, రాపేటి పరమేశ్వరరావు, పి.భాగేశ్వరరావు, ప్రసాద్, ఆళ్ల సూరిబాబు, రాము, దేముళ్లు పాల్గొన్నారు.



నెహ్రూ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

ములగాడ : ప్రకాష్‌నగర్‌లోని మల్కాపురం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను ఎంఇఒ త్రినాధ్ ప్రారంభించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ అజయ్‌కుమార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, సుంకర చలపతిరావు, జి.కెవి.రాజు పాల్గొన్నారు.

సీతమ్మధార : ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. రచయిత రాణి శర్మ పాల్గొని, క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయం కార్యదర్శి డిఎస్ వర్మ, డాక్టర్ డివి సూర్యారావు, దుర్గారాణి సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందపురం : స్థానిక శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల సందర్భంగా జాతీయ పతాకాన్ని సర్పంచ్ చందక లక్ష్మి ఆవిష్కరించారు. నెహ్రూ విగ్రహానికి నివాళ లర్పించారు. లైబ్రేరియన్ డివిఎస్ అప్పారావు, ఉప సర్పంచ్ బంటుపల్లి రమణమ్మ, ఎంపిటిసి కొట్యాడ రమాదేవి, పాఠశాల చైర్మన్ కొలుసు ఎర్రమ్మ పాల్గొన్నారు

గొలుగొండ : స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. నెహ్రూ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పారావు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : స్థానిక ఐదు రోడ్ల జంక్షన్లో గ్రంథాలయంలో ఎంఇఒ నాగేంద్ర నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె.త్రిమూర్తులు, విశ్రాంత లైబ్రేరియన్ మురళీకృష్ణ, విశ్రాంత హెచ్ఎం కెవి సుబ్బారావు, లైబ్రేరియన్ దమయంతి పాల్గొన్నారు.

చీడికాడ : విద్యార్థులు పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంచుకోవాలని ఎంఇఒ బొంజు బాబు సూచించారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆటలు, పాటలు నిర్వహించి 20వ తేదీన బహుమతులు ప్రదానం చేస్తామని లైబ్రేరియన్ జోగేశ్వరి తెలిపారు.

నక్కపల్లి : స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అధికారి గోవిందేశ్వరరావు ఆధ్వర్యంలో, చిన దొడ్డిగల్లు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జనార్ధన్ ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి.

రోలుగుంట : స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి ఎస్.వరలక్ష్మీ ఆధ్వర్యంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి హైస్కూల్ హెచ్ఎం టిఎస్ఎస్.ప్రసాద్, సోషల్ టీచర్ శర్మ, సిఆర్‌పి సతీష్ పాల్గొన్నారు.

పుస్తక పఠనం ద్వారా బంగారు భవిష్యత్తు : కలెక్టర్

విశాఖ కలెక్టరేట్ : పుస్తక పఠనం ద్వారా అజ్ఞానం తొలగిపోతుందని, పేదరికం కనుమరుగైపోతుందని, యువతకు బంగారు భవిష్యత్తు లభిస్తుందని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ అన్నారు. విద్యార్థులు, యువత లైబ్రరీలకు రావాలని, పుస్తకాలు చదవటం అలవాటుగా మార్చుకోవాలని హితవు పలికారు. సూర్యాబాగ్‌లోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గురువారం ఏర్పాటుచేసిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాలు మనందరికీ దారిచూపే లైట్‌హౌస్‌లు లాంటివని అభివర్ణించారు. నెహ్రూ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ్‌కుమార్, జిల్లా కేంద్ర గ్రంథాలయ కార్యదర్శి ఆర్‌సిహెచ్.వెంకటరావు, డివిజనల్ పిఆర్ఒ డి.నారాయణరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-చోడవరం : రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ తైక్వాండో పోటీలకు చోడవరం విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ నెల 13న విశాఖ మల్కాపురం సెయింట్ ఉమెన్స్ కాలేజీలో 38 జిల్లా స్థాయి సబ్ జూనియర్ క్యొరుగి, 13వ పూమ్‌సే తైక్వాండో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో చోడవరానికి చెందిన విద్యార్థులు బంగారు పతకాలు 12, రజతం 10, కాంస్య పతకాలు 13 సాధించారు. పూమ్ సే డివిజన్‌లో కొల్లిపార తన్విత్ ఉదయ్ 3, డి హాసిని 2, సూహాన్ 1, ధనుష్ 2, రాఘవ 2, వి ఈశిత శారద 1, అనకాపల్లి ముస్కాన్ బాను బంగారు పతకాలు సాధించారు. ఎ పూజ శ్రిత, చుక్కల లాస్య, కె రాజ్ కుమార్, కె కార్తికేయ, చారీక్, మోహిత్, కృతి, హైతి బాపు, షర్మి అనకాపల్లి బర్ద్వాజ్ రజత పతకాలు, యస్ జ్ఞానవి 2, బి జ్యోస్మిత, కె కార్తికేయ, ఎ దేవాన్స్, యస్ ప్రియాంజన్ సాయి, యస్ జీనీత్ కుమార్, డి సుహాన్, బి యొదాదిత్య భార్గవ్, పి.జశ్వంత్, యస్ విజయేందర్, షర్మిల, దుశాంత్, సంతోష్‌లు కాంస్య పతకాలు సాధించారు. బంగారు, రజత పతకాలు సాధించిన విద్యార్థులు ప్రకాశం జిల్లా, కందుకూరు ఇంజనీరింగ్ కాలేజీ ఆడిటోరియంలో 15 తేదీ నుండి 17 తేదీ వరకు జరగబోయే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ క్యొరుగి, పూమ్ సే తైక్వాండో పోటీల్లో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థులు, కోచ్‌లు నోకియా ప్రసాద్, గండి శేఖర్, దూలం రమేష్, టీమ్ మేనేజర్ కే జాన్ సాగర్‌లను ఏపి తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి హర్ష వర్ధన్ అభినందించారు.

రైవాడ రిజర్వాయర్‌లో పోస్టల్ ఉద్యోగి మృతదేహం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని చింతలపూడి పోస్ట్ ఆఫీస్ ఉద్యోగి దాసరి సత్య ప్రవీణ్ (23) మృతదేహం రైవాడ జలాశయంలో గురువారం ఉదయం లభ్యమైంది. తన కుమారుడు కనిపించడం లేదని సత్యప్రవీణ్ తండ్రి లోవరాజు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేసిన విషయం విధితమే. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రైవాడు జలాశయం సందర్శించడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి జలాశయంలో పడిపోయి ఉంటారని స్థానికులు అంటున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్‌కు తరలించారు.



ట్రైనింగ్ తీసుకుంటున్న విద్యార్థులు

విద్యార్థులకు స్కౌట్స్ శిక్షణ

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని ఉద్దండ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలువురు విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సంబంధించి శిక్షణ ఇస్తున్నట్లు హెచ్ఎం డి.సత్యారావు తెలిపారు. టీచర్లు ఎం హరిత కుమారి, పి శేఖర్ ల ఆధ్వర్యంలో 30 మంది బాలికలు, 22 మంది బాలురుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు హెచ్ఎం తెలియజేశారు.



అవగాహన కల్పిస్తున్న జడ్జి

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: స్థానిక కోర్టు ఆవరణలో గురువారం అంబేద్కర్ గురుకులం పాఠశాలలో చట్టాలపై సివిల్ జడ్జి షియాజ్ ఖాన్ అవగాహన కల్పించారు. న్యాయస్థానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ ప్రభాకర్, అడ్వకేట్ అప్పల నాయుడు, నరసింహారావు పాల్గొన్నారు.

కొండ చిలువ హతం


ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం లో పి.పొన్నవోలు శివారు ఆర్.కొత్తూరు గ్రామ సమీపంలో దిబ్బలూరు పొలాల్లో గురువారం కొండ చిలువ ను స్థానిక రైతులు హతమార్చారు. స్థానిక రైతు కోసిరెడ్డి అప్పారావు జీడీ మామిడి తోటలో ట్రాక్టర్తో దుక్కు దున్ను తుండగా కొండ చిలువ కనపడటంతో డ్రైవర్ రైతులకు సమాచారం అందించాడు. రైతులు కర్రలతో కొట్టి హత మార్చారు.



వినతులు స్వీకరిస్తున్న అధికారులు

25 దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని కొంగ సింగి గ్రామంలో గురువారం రీ సర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల నుంచి 25 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, రీ సర్వేలో జరిగిన లోటుపాట్ల పరిష్కారం కోసం ఈ గ్రామసభలు నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



పరీక్షిస్తున్న వైద్యులు

కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలో అమ్మ పేట గ్రామంలో కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభించడం జరిగిందని గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్యాంకూమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుటుంబంలో ప్రతి ఒక్కరికీ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించడం జరుగు తుందన్నారు.

కార్పొరేషన్ డైరెక్టర్ల నియామకం

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్ :నర్సీపట్నం నియోజక వర్గంలో వెలమ, గవర , నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లుగా పలువురు కు చోటు దక్కింది. నాతవరం మండలానికి చెందిన జనసేన పార్టీ నాయకులు సూర్యచంద్ర మొదటి నుంచి నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

నర్సీపట్నం నుండి గవర కార్పొరేషన్ డైరెక్టర్ గా ఆళ్ళ మంగరాజు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ యువతకు మంచి అండదండలుగా నిలిచేవారు. గొలుగొండ మండలం నుండి నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గా పుల్లేటికుర్తి అప్పల రమేష్ కు చోటు లభించడంతో నియోజకవర్గ నేతలు హర్షం వ్యకం చేస్తున్నారు.



మంగరాజు



అప్పల రమేష్



సూర్యచంద్ర

హెటిరో నిధులతో వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని చినతీనార్ల గ్రామంలో స్థానిక హెటిరో డ్రగ్స్ కంపెనీ సి ఎస్ ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను కంపెనీ ప్రతినిధులు గురువారం ప్రారంభించారు. గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తడంతో ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తి మేరకు కంపెనీ యాజమాన్యం ముందుకు వచ్చి 10 లక్షల ఆర్థిక సాయంతో వాటర్ ప్లాంట్ ను నిర్మాణం చేపట్టింది. ఈ మేరకు కంపెనీ ప్రతినిధులు ఎస్ కుల్లారెడ్డి, ఎం సుబ్బారెడ్డి,ఎన్ రాజారెడ్డి చేతుల మీదుగా వాటర్ ప్లాంట్ను ప్రారంభించారు. కంపెనీ చైర్మన్ బండి పార్థసారథి రెడ్డి సూచనల మేరకు ఇప్పటికే పలు గ్రామాల్లో పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముసలయ్య, సిఎస్ఆర్ టీం ప్రతినిధి సిహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



ప్లాంట్ ను ప్రారంభిస్తున్న కంపెనీ ప్రతినిధులు

పిండి వంటల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-నక్కపల్లి:పాయకరావుపేట శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో మూడు రోజుల పాటు సాంప్రదాయ పిండి వంటల తయారీపై విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. తయారీలో నైపుణ్యాలను విద్యార్థులకు తెలియజెప్పడమే కాకుండా సాంప్రదాయ రుచులపై అవగాహన కల్పించడం ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశ్యమని విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏషియన్ కాలేజ్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్ డైరెక్టర్ వై.రాజేష్, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డి.రూప స్వర్ణకుమారి పాల్గొన్నారు.



వంటకాలు తయారు చేస్తున్న విద్యార్థులు

సమస్యలు పరిష్కరించాలని

108 ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 108 వాహన సిబ్బంది గురువారం ఎంపీడీవో విజయలక్ష్మి, తహసిల్దార్ ఎం.లక్ష్మికు వినతి పత్రాలు అందజేశారు. తక్షణమే తమ డిమాండ్లను పరిష్కరించకుంటే ఈ నెల 25 నుంచి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మె చేస్తామని హెచ్చరించారు.

సబ్బవరం : 108 సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని స్థానిక మండల పరిషత్ ఏవో శివప్రసాద్ నారాయణకు, డిప్యూటీ తహశీల్దారు సిహెచ్ అప్పారావు సమ్మె నోటీస్ అందజేశారు. కార్యక్రమంలో జి.సంజీవరావు, కే.సతీష్కుమార్, ఏ.శ్రీనివాసరావు, ఎస్. ఇంద్ర రమణ, కే.సూరిబాబు పాల్గొన్నారు.

రావికమతం:ప్రభుత్వం తక్షణమే సమస్యలను పరిష్కరించాలని రావికమతం ప్రాంతానికి చెందిన 108 ఉద్యోగులు ఎస్ .మణికంఠ, శంకర్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బానోజీరావుకు వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 25 లోపు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే సమ్మెలో పాల్గొనడానికి తాము సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఇంక్రిమెంట్స్, ఏరియర్స్ చెల్లించాలని, 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్ రాయవరం :అడ్డురోడ్డులో 108 కార్యాలయం వద్ద సిబ్బంది నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. 108 ఉద్యోగులను వైద్యసిబ్బందిగా పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనువాసరావు, సత్యనారాయణ, రాజేష్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



బుచ్చయ్యపేటలో అందజేస్తున్న సిబ్బంది



రావికమతంలో అందజేస్తున్న సిబ్బంది

నేటితో ఉపకార వేతనాలకు గడువు ముగింపు

ప్రజాజాశక్తి- రావికమతం:2024-25 విద్యా సంవత్సరంనకు గాను దివ్యాంగ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న జాతీయ ఉపకార వేతనాలు పొందుటకు 9, 10 చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ లో ఈనెల 15వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, గత సంవత్సరం మండలం నుండి 24 మంది దివ్యాంగ విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలుకు ఎంపికయ్యారన్నారు. ఈ సంవత్సరం కూడా వారు 15వ తేదీలోగా రెన్యూవల్ చేసుకోవాలన్నారు. కొత్తగా అప్లై చేసేవారు ఆధార్ కార్డు, యు.డి.ఐ.డి, రేషన్ కార్డు, ఫోటో, సదరం సర్టిఫికెట్, బ్యాంక్ ఎకౌంట్, కుల ధృవీకరణ పత్రములుతో నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ లో అప్లై చేసుకోవాలన్నారు. నేషనల్ స్కాలర్షిప్ కు ఎంపికైన శారీరక వైకల్యం గల దివ్యాంగ విద్యార్థులకు సంవత్సరానికి 9000 రూపాయలు, మానసిక, దృష్టి వైకల్యం దివ్యాంగ విద్యార్థులకు 11 వేలు, దృష్టి లోపం గల దివ్యాంగ విద్యార్థులకు రూ.12,400, కస్తూరిబా పాఠశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు రూ 14,600 చొప్పున మంజూరు చేస్తారని తెలిపారు.

పోసానిపై ఫిర్యాదు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పోసాని మురళీకృష్ణ పై స్థానిక టౌన్ పోలీస్ స్టేషన్ లో టిడిపి అనకాపల్లి పార్లమెంటరీ సెక్రటరీ కొండ్రు మరిడయ్య గురువారం సిఐ గోవిందరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మరిడయ్య మాట్లాడుతూ, టిటిడి చైర్మన్ పై చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

తాగునీటి ట్యాంకు క్లీనింగ్

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట పంచాయతీ పరిధి గాంధీనగర్లో వున్న తాగునీటి రక్షిత పథకం వాటర్ ట్యాంక్ను గురువారం పంచాయతీ ఈఓ జ్యోతి ఈశ్వర్రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది క్లీనింగ్ చేయడంతో పాటు క్లోరోనేషన్ చేశారు. గత కొన్నా ళ్ళు గా తాగునీరు సక్రమంగా రాకపోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై గత నెల 16న ప్రజాశక్తిలో వార్త ప్రచురణ కావడంతో స్పందించారు. ట్యాంక్ క్లీనింగ్ చేయడంతో పాటు, మరమ్మతులకు గురైన ప్రాంతంలో కొత్త పైప్ లైన్ వేసి తాగునీరు సరఫరాను పునరుద్ధరణ చేశారు..



క్లీనింగ్ చేయిస్తున్న సిబ్బంది



జాబితాను ప్రదర్శిస్తున్న నాయకులు

నీటి సంఘాల ఓటర్ల జాబితా ప్రదర్శన

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట గ్రామ రెవిన్యూ పరిధిలోవున్న నీటి సంఘాల ఓటర్ల జాబితాను గురువారం విఆర్వో సుబ్బయ్య, పంచాయతీ ఉప సర్పంచ్ దేవా, ఈఓ జ్యోతిశ్వర్ రెడ్డి సమక్షంలో సచివాలయం వద్ద ప్రదర్శించారు. కొత్తకోట పరిధిలో వరకట్టు, అచ్చన్న కట్టు, ముంత మామిడి కట్టు, సంత కట్టు, పెద్దకట్టుకు సంబంధించి రైతుల ఓటర్ల జాబితాను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పూడి దేవ, వి ఆర్ వో లక్ష్మి పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కంపెనీ ప్రతినిధి

పామాయిల్ సాగుపై అవగాహన

ప్రజాశక్తి-నాతవరం: మండలంలోని చమ్మచింత పంచాయితీ పి.ఎన్.డి. పాలెం గ్రామంలో పతంజలి కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు పామాయిల్ పంట సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. పతంజలి కంపెనీ సీనియర్ మేనేజర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, , బిందు సేద్యం, తక్కువ పెట్టుబడులతో అధిక ఆదాయం పొందే విధంగా తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఆయిల్ ఫామ్ ను ప్రధాన పంటగా సాగు చేస్తూనే, కోకో, పిప్పళ్ళ వక్క ,అరటి వంటి ఇతర పంటలను అంతర పంటలుగా సాగు చేయడంతో ఆదాయం పొందవచ్చునని రైతులకు సూచించారు. ఉద్యాన శాఖ అధికారి ఎస్ శిరీష, కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ రమేష్, ఫీల్డ్ ఆఫీసర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఇఓపిఆర్డి

ప్రణాళికాబద్ధంగా పంచాయతీల అభివృద్ధి

ప్రజాశక్తి -కోటవురట్ల:పంచాయతీల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు సూచించారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో కార్యదర్శులతో నిర్వహించిన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో చంద్రశేఖర్, ఈఓపిఆర్డి రఘురాం పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

భారాలపై సిపిఎం ప్రజా పోరు


కె.కోటపాడులో ధర్నా చేపడుతున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోయి సామాన్య ప్రజలకు కుదేలవు తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద గురువారం సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భాగా లోకనాథం మాట్లాడుతూ, ధరలు పెంచుకుంటూ పోతే సామాన్యులు ఎలా బతకాలని ప్రశ్నించారు. డిఎస్సీ వాయిదాతో నిరుద్యోగులు అగమ్యగోచరంగా ఉన్నారన్నారు. నిరుద్యోగులు ఎన్నో నెలలుగా కోచింగ్లు తీసుకుని ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని, అయోమయంలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమంటూనే ట్రూ అప్ ఛార్జీల పేరుతో భారాన్ని ప్రజలపై వేయడం సరికాదన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ 6 పథకాలను వెంటనే నెరవేర్చాలన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమల్లో స్థానికులకు 75శాతం ఉద్యోగాలు కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. విశాఖ డెయిరీ పాలసేకరణ ధరను తగ్గించి పాడి రైతుల నడ్డివిరిచిందన్నారు. చెన్నై కారిడార్ నిర్వాసితులకు చట్టప్రకారం పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సబ్యులు రుత్తల శంకరరావు, అడిగర్ల రాజు, ఎల్.గౌరి, కెవి సూర్యప్రభ, ఈశ్వరరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

నక్కపల్లి:ధరలను తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం రాజేష్ డిమాండ్ చేసారు. సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. డిప్యూటీ తహశీల్దార్ అన్నాజీరావుకు వినతిపత్రం అందజేశారు. నిత్యావసర వస్తువుల ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏ.అప్పలరాజు, వి.అప్పారావు, ఎం.రమణ, పి.వెంకన్న పాల్గొన్నారు.

చీడికాడ:సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయాల వద్ద నిరసన చేపట్టారు. సి.పి.ఎం. మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాట్లాడుతూ, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలన్నారు. పాడి రైతులకు ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఎం. నాయకులు రాజబాబు, నాగరాజు, మహిళా సంఘం నాయకురాలు మంగమ్మ, రామలక్ష్మి, రాజు, లక్ష్మి, నూకాలమ్మ పాల్గొన్నారు,

అనకాపల్లి : సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజాపోరులో భాగంగా గురువారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, నాయకులు బి.ఉమామహేశ్వరరావు, కె.తెల్లయ్యబాబు, సుభాషిణి, కె.ఈశ్వరరావు, పి.చలపతి, నూకఅప్పారావు, అల్లు రాజు పాల్గొన్నారు.

మునగపాక : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ శేషు కుమార్కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వివి శ్రీనివాసరావు, మండల నాయకులు ఎస్ బ్రహ్మాజీ, ఆళ్ళ మహేశ్వరావు, పెంటకోట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


నక్కపల్లిలో వినతిపత్రం ఇస్తున్న నేతలు

సబ్బవరం : ప్రజా సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బి.ప్రభావతి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ బి.చిన్నికృష్ణకు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యాన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఉప్పాడ సత్యవతి, పి కోటేశ్వరరావు, మొల్లేటి గౌరీశ్వరరావు, వి.అర్జునరావు పాల్గొన్నారు.

రాంబిల్లి : మండలంలోని కొత్తపట్నం, వాడ నరసాపురం, గోవిందపాలెం, రాంబిల్లి, జిరాయితీ చింతువా తదితర గ్రామ సచివాలయాల వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టి, వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జి.దేముడు నాయుడు, నాయకులు ఎన్. నారాయణరావు, ధోని కాసియా, చందక రామకృష్ణ, సిహెచ్ గంగరాజు, సిహెచ్ అప్పలరాజు, ఎన్ పాపారావు, సిహెచ్ నూకరాజు, అప్పారావు పాల్గొన్నారు.


చీడికాడలో...

చోడవరం : వి.మాడుగుల మండలంలో శంకరం గ్రామ సచివాలయం వద్ద సిపిఎం నాయకులు ఆందోళన చేపట్టిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం వి.మాడుగుల మండల కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, నాయకులు కోర్ర దేవదాసు, ఉండూరు ఈశ్వరరావు, సోలం చంద్రశేఖర్, గిన్నెపల్లి సోలం వరలక్ష్మి, సుర్ల దేముడమ్మ పాల్గొన్నారు.


గోపాలపట్నంలో..

కె.కోటపాడు : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఎం జిల్లా నాయకులు గండి నాయనబాబు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, తహశీల్దారుకు వినత పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎర్ర దేముడు, పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : మండలంలోని తిమ్మరాజుపేట, హరిపాలెం, చౌడపల్లి, పూడిమడక సచివాలయాలు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వాహించారు. పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం నాయకులు కర్రి అప్పారావు, కూండ్రపు సోమునాయుడు, చేపల తాతయ్య, సరగడం రామునాయుడు, నడుపూరు సన్యాసిరావు, ఆర్ లక్ష్మి, రమణ, చౌడిపల్లి అప్పారావు పాల్గొన్నారు.

పరవాడ : ప్రజా పోరుయాత్ర కార్యక్రమం పరవాడ బీసీ కాలనీలో సిపిఎం నాయకులు పి.మాణిక్యం ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి, బీసీ కాలనీ సచివాలయం సెక్రటరీ అచ్యుతరావు, మహిళా పోలీస్ పద్మకి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో దేవుడమ్మ, సన్యాసమ్మ, చెందె వుడమ్మ, నూకరత్నం పాల్గొన్నారు.

చోడవరం : ప్రజాపోరు ప్రచారంలో భాగంగా చోడవరంలో సిపిఎం నాయకులు ఎస్వి నాయుడు ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేపట్టారు. సందర్భంగా ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న ధారాలను ప్రజలకు వివరించారు.

సీతమ్మధార : సామాన్యుడికి అందుబాటులో ఉండాల్సిన నిత్యావసర వస్తువుల ధరలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత పెరిగేలా చేయడం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మండిపడ్డారు. విద్యుత్ ట్రూఅప్, ఇంధనపు ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కుతీసుకోకుంటే తీవ్ర ఆందోళన తప్పదని హెచ్చరించారు. స్టీల్ప్లాంట్ను సెయిల్లో విలీనం చేయడం, ధరలు, ఛార్జీల నియంత్రణ, నిరుద్యోగులు, యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పన, మహిళలకు రక్షణ కల్పించాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రజాపోరు ముగింపులో భాగంగా సీతమ్మధార తహశీల్దార్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించి, తహశీల్దార్కు వినతిపత్రాన్ని అందజేసారు. సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు అధ్యక్షత వహించిన ధర్నాలో జగ్గునాయుడు మాట్లాడుతూ ధరలను అదుపుచేస్తామని ఎన్నికల ముందు కూటమి నేతలు ఇచ్చిన హామీని అమలు చేయకుంటే ప్రజలు తగిన బుద్ధిచెబుతారన్నారు. ప్రభుత్వం రేషన్డిపోల ద్వారా నాణ్యమైన బియ్యం, 16రకాల నిత్యావసరాలను సబ్సిడీపై పంపిణీ చేయాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు, జివిఎంసి ఫ్లోర్లీడర్ డాక్టర్బి.గంగారావు మాట్లాడుతూ స్టీల్ప్లాంట్ను రక్షిస్తామన్న చంద్రబాబు, పవన్కళ్యాణ్, అధికారంలోకి వచ్చాక విస్మరించడం శోచనీయమన్నారు. రుషికొండ ప్యాలెస్ చూసేందుకు కలిగిన తీరిక, స్టీల్ప్లాంట్ సందర్శనకు లేకపోయిందాయని ప్రశ్నించారు. స్టీల్ప్లాంట్ ప్రభుత్వరంగంలో కొనసాగితేనే ఆంధ్రరాష్ట్రానికి, ఉత్తరాంధ్రకు భవిష్యత్ ఉంటుందన్న విషయాన్ని గుర్తెరిగి వ్యవహరించాలని, లేకుంటే చంద్రబాబు, పవన్కల్యాణ్కు మనుగడ ఉండదని హెచ్చరించారు. .సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.మణి మాట్లాడుతూ కార్మికులకు, రైతులకు కూటమి ప్రభుత్వాలు ద్రోహం చేస్తున్నాయని, మహిళలకు రక్షణ లేకున్నా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదన్నారు. కార్యక్రమంలో జగదాంబ జోన్ కన్వీనర్ ఎం.సుబ్బారావు, సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు యుఎస్ఎన్.రాజు, వి.నరేంద్రకుమార్, జోన్ నాయకులు బి.కృష్ణారావు, పి..శంకరరావు, కె.కుమారి, జి.అప్పలరాజు, వరలక్ష్మి, కె.మణి, పి.గౌరీష్, అప్పారావు, చంద్రశేఖర్, నాయుడు, ఎం.చంటి, కుమార్ మంగళం పాల్గొన్నారు.


రాంబిల్లిలో..

మధురవాడ : సిపిఎం మధురవాడ జోన్ కమిటీ ఆధ్వర్యంలో మధురవాడ వంతెన నుంచి మార్కెట్ కూడలి వరకు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఆర్కెఎస్వి.కుమార్ మాట్లాడుతూ, నిత్యావసరాలు, విద్యుత్ఛార్జీల భారంతో సామాన్యుల జీవనం దుర్భరంగామారుతున్నా కూటమి పాలకులకు పట్టడం లేదని మండిపడ్డారు. ట్రూఅప్, సర్దుబాటు పేరుతో పెంచిన రూ.ఆరువేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించాలన్నారు కార్యక్రమంలో సిపిఎం నాయకులు డి.అప్పలరాజు, పి.రాజ్ కుమార్, డి కొండమ్మ, బి భారతి, కె.సుజాత, సిహెచ్ శేషుబాబు, బొట్టా నరసింగరావు, డి రవి, జి.మంగశ్రీ, కె.రాము,వి గోవింద,ఎ.గురుమూర్తి రెడ్డి, పుష్ప, ఎస్ పైడితల్లి పాల్గొన్నారు.

పెందుర్తి: సిపిఎం గోపాలపట్నం జోన్ కమిటీ ఆధ్వర్యంలో పెందుర్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. పార్టీ జోన్ కమిటీ సభ్యురాలు బి.రమణి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలు జోన్ కార్యదర్శి బి జగన్, సభ్యులు జక్కన్న, సత్యనారాయణ, వెంకట్,లక్ష్మి, తిరుపతిరావు, నాయకులు కె.అప్పలనాయుడు, అనంతలక్ష్మి, ప్రభుదేవా, మౌలాలి, మహేష్, అన్నపూర్ణ, మహాలక్ష్మి పాల్గొన్నారు.


మధురవాడలో..

గాజువాక : ధరాభారం, ఛార్జీల పెంపును నిరసిస్తూ సిపిఎం గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, వినతిపత్రం అందజేశారు సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం రాంబాబు మాట్లాడుతూ, స్టీల్ప్లాంట్ను పరిరక్షించుకోవడానికి ఐక్యఉద్యమాలను మరింత ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు. బి శ్రీను అధ్యక్షత జరిగినధర్నాలో జోన్ కమిటీ సభ్యులు ఎ.లోకేష్, ఆర్ నాగేశ్వరరావు, డి రమణ, జి లక్ష్మి, గొలగాని అప్పారావు, వివైవి.రమణారావు డి శ్రీనివాస్, ఎస్ గణేష్, ఎం శ్రీదేవి, పి జ్యోతి పాల్గొన్నారు.

పెదగంట్యాడలో

గాజువాక : పెదగంట్యాడ తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. పార్టీ నేతలు బి. గుర్రప్పు, డి వెంకటరావు, కణితి అప్పలరాజు, యు సోమేష్, ఇవి రమణ, కెవి చారి, డి దేవుడు, సాయి, హుస్సేన్, పి తిరుపతి, డి వీరారెడ్డి, జి పెద్దిరెడ్డి, ఎస్ శంకర్ పాల్గొన్నారు.

భీమునిపట్నం : సిపిఎం భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. పార్టీ జోన్ కమిటీ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి, రవ్వ నరసింగరావు, ఎస్ అప్పలనాయుడు, భాగం లక్ష్మి, పెంట రాజు, నమ్మి నాయుడు, పంపాన సూర్య నారాయణ పాల్గొన్నారు

ములగాడ : ములగాడ తహశీల్దర్ కార్యలయం వద్ద సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో జోన్ నాయకులు కె.పెంటారావు అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ములగాడ తహశీల్దర్ భుజంగరావుకు వినతిపత్రం అందజేశారు జోన్ కార్యదర్శి పి.పైడిరాజు, నాయకులు ఆర్ .లక్ష్మణమూర్తి, పెంటారావు, బూడి శ్రీను, కె.రమణ, ఎన్ శ్రీను, ఎ.సత్యారావు, ఆర్.విమల, వై.కళ్యాణి, మమత, నరేష్, నీలయ్య యు.రాజారావు, గణేష్, బి. రాంబాబు, ఈశ్వరరావు, దాసు, ఏసుబాబు, బుజ్జి, మహిళలు పి. వరలక్ష్మి జయలక్ష్మి, విజయ, యు.హేమాజ్యోతి, నిర్మల, కృష్ణవేణి, ఈశ్వరమ్మ, డి.కళా పాల్గొన్నారు.

గోపాలపట్నం: స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యాన నినాదాలు చేస్తూ ధర్నా నిర్వహించారు. తహశీల్దార్కు వినతి పత్రం అందజేశారు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.పద్మ, బలివాడ వెంకటరావు, కంచరపాలెం జోన్ కార్యదర్శి బొట్టా ఈశ్వరమ్మ, కమిటీ సభ్యులు అప్పారావు, పి.అనసూయ, సూర్యకాంతం, ఆర్.శ్రీనువాసరావు, ఆర్ రామలక్ష్మీ, ఎం.ఈశ్వరరావు, బి.సింహాచలం, ఎస్ శ్రావణి, సోమేశ్వరరావు పాల్గొన్నారు.


పెందుర్తిలో..